
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 23, ఫిబ్రవరి, 2023 | 16 పేజీలు


## ఈ ప్రాంతం ఆడపడచులు చైతన్యానికి ప్రతీక..



వివరాలు మెయిన్‌లో

కేసిఆర్ వచ్చాక మనవడికి ఉద్యోగం రాలేదు కానీ..మందు అలవాటైందని ఓపెద్దవ్వ చెప్పింది..

ఎవరిని కదిలించినా ఎక్కడ చూసినా దు:ఖమే కనిపిస్తుంది

## దారిపై దండా





2 లో..

- అభివృద్ధి పేరుతో అటవీ శాఖ అధికారుల పైసా వసూల్
- వాహనదారుల జేబులకు చిల్లులు పొడుస్తున్న అటవీ శాఖ
- కొత్త అధికారుల కొత్త జీవోలతో తలలు పట్టుకుంటున్న వాహనదారులు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండలంలోని 163వ జాతీయ రహదారి అయిన పసర, తాడ్వాయి పరిసర ప్రాంతాలలో ఉన్న అడవిని అభివృద్ధి చేసే పేరుతో అటవీ అధికారుల ఆటవిక అధికారం వచ్చి పోయే వాహనాల దగ్గర డబ్బులు వసూలు చేసే విధంగా కొనసాగుతుంది. అభివృద్ధి పేరుతో జాతీయ రహదారిపై ప్రతినిత్యం వాహనదారుల నుండి అటవీ శాఖ సిబ్బంది డబ్బులు వసూలు చేస్తూ ఉన్నారు. అభివృద్ధి సంగతి దేవుడెరుగు రాష్ట్రంలో, దేశంలో యజమానులు గగ్గోలు పెడుతున్నారు.

## గిరినేతరుల పట్టాలపై కొర్రీలేలా?

- చట్టం రాక ముందే ఉన్న వారికి హక్కులెందుకు ఉండవు
- ప్రభుత్వం అందరిని సమానంగా చుడాలని వినతి



ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

నాడు నైజాం వ్యతిరేక పోరులో గిరిజన గిరినేతరులు తారతమ్యం లేకుండా అందరు కలిసి పోరాడి ఆ పోరులో గిరిజనులు గిరినేతరులు నిజాం ప్రభుత్వ తుపాకి తుటాలకు అశువుల బాసిన విషయం విదితమే. అనేకమంది జైళ్లపాలైనారు. మహిళలు అత్యాచారాలకు గురైనారు. ఈ ప్రాంతంలో దాదాపుగా గిరిజనులు గిరినేతరులు సమానంగానే ఉన్నారు. నిజాం వ్యతిరేక పోరులో గిరిజనులు గిరిజనేతరులు నాయకత్వం వహించారు. భూములపై నాడు అందరికి సమాన హక్కులే ఉండేవి.

## పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టదా?



2 లో..

- నాలుగు నెలలుగా రాని జీతాలు
- అన్నమో రామచంద్ర అంటూ బిక్కు బిక్కుమంటున్న కార్మికులు

నల్లబెల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందిని పారిశుద్ధ్య కార్మికులుగా నామకరణం చేసి వారిని గుర్తించింది. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలలుగా వారికి ప్రభుత్వం వేతనాలు అందించక పోవడంతో అన్నమో రామచంద్రా అని బిక్కు బిక్కుమని కార్మికులు వారి గోడును ఎవరికి చెప్పుకోవాలో అని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.

## సమస్యల వలయం చదువుల నిలయం



- కెజిబివి విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
- పనిచేయని విద్యుత్ మోటారు
- నీటి కోసం విద్యార్థులు అష్టకష్టాలు
- మోనూ ప్రకారం అందని ఆహారం

వెంకటాపుర్ (నూగూరు), ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమస్యల వలయంగా మారింది. నిరుపేత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలే లక్ష్యంతో ప్రభుత్వం కెజివిబి హాస్టల్లను ఏర్పాటు చేస్తే అధికారులు నిర్లక్ష్యంతో అది నీరుకారుతుంది.




# దారిపై దందా

(మొదటి పేజీ తరువాయి..)

జాతీయ రహదారులపై ఎక్కడైనా సరే టోల్ గేట్ తప్ప మరే ఇతర చెక్ పోస్టులు ఉండవు. జాతీయ రహదారికి అడ్డంగా ఐరన్‌తో తయారు చేసిన స్టాప్ బోర్డును అడ్డంగా పెట్టి వాహనాలను ఆపుతూ అభివృద్ధి పేరుతో రుసుము వసూలు చేస్తున్నారు. గత కొంతకాలంగా అటవీ శాఖ అధికారులు కొత్త జీవోల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏమిటని పర్యావరణ ప్రేమికులు అటవిశాఖ అధికారులు తీరును ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారులపై అటవీ శాఖ ఆధ్వర్యంలో ఐరన్ నిర్మాణంతో చేసిన చెక్ పోస్టులను పెట్టకూడదని జాతీయ రహదారి నిబంధనలకు విరుద్ధమని జాతీయ రహదారి ఉన్నతాధికారులు తెలుపుతున్నారు. ఈ విషయమై స్థానిక అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా తమకేమీ తెలియదు ఉన్నతాధికారులు ఇలా చేయమన్నారని తాము చేస్తున్నామని అంతకుమించి మాకు ఏమీ తెలియదని స్థానిక సిబ్బంది తెలుపుతున్నారు. కింది స్థాయి సిబ్బంది ఒకరికొకరు పొంతనలేని సమాధానాలతో వాహ యజమానులు ఒకింత అయోమయానికి గురవుతున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం కూడా ఇలాంటి పద్ధతిని అవలంబించి ఈ పద్ధతి సరైనది కాదని చాలించారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ఉన్నతాధికారులు కొత్త జీవోల పేరుతో గతంలో కంటే పెంచి మరి వసూలు చేస్తున్నారు. అడవుల అభివృద్ధి పేరుతో జాతీయ రహదారిపై అటవీ అధికారులు ఆటవికంగా వాహ యజమానుల నండి రుసుము వసూలు చేస్తున్నారని ఇది సమంజసం కాదని వాహనదారులు తెలుపుతున్నారు. ఈ విషయంలో తాము యూనియన్ తరపున కోర్డును ఆశ్రయించే పద్ధతిలో న్యాయవాదుల సలహాలను తీసుకుంటున్నట్లు వాహ యజమానులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా మాకేమీ సంబంధం లేదన్నట్టుగా చెప్పారు. అమలు చేయాల్సిందే అన్నట్టుగా అటవీ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అటవీ వాఖ ఉన్నతాధికారులు ఈ విషయమై పునరాలోచించాలని, ఎక్కడ లేని ఈ పద్ధతిని ఇక్కడ ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసమని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఒకే జాతీయ రహదారిపై అనేక ప్రదేశాలలో టోల్ గేట్లు ఉండడం వల్ల వాహన దారులు జేబుకు చిల్లుపడుతోందని కొత్తగా ఇలాంటివి పెట్టి ఇంకా ఇబ్బందులకు గురి చేయొద్దని కోరుతున్నారు. అటవీ శాఖలో అధికారులు మారినప్పుడల్లా కొత్త జీవోల పేరుతో పైసా వసూలు కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని, అధికారులు వసూలు చేసి సొమ్ముతో రోజురోజుకు తరిగిపోతున్న అడవిని ఎంత మేరకు అభివృద్ధి చేశారు అఇ పర్యావరణ ప్రేమికుడు ప్రశ్నిస్తున్నారు. లారీ వంటి పెద్ద వాహోనాలకు రూ.200, కారు,జీపు వంటి వాహనాలకు రూ.50 వసూలు చేయడం నిర్బంధ వసూలేనని వాహనదారులు అంటున్నారు. జాతీయ రహదారిపై అటవీ శాఖ అధికారుల పెత్తనం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారి నిర్మా పనులకు అటవీశాఖ అనుమతులు ఇచ్చినప్పుడే దానిపై పూర్తి హక్కులు జాతీయ రహదారి అధికారులకు మాత్రమే ఉంటాయని అంటున్నారు. ఇప్పటికైనా ఇలాంటి పద్ధతులకు స్వస్తి పలికి వాహన యజమానులకు సహకరించాలని కోరుతున్నారు. ఇటీవల కాలంలో తునికాకు లోడుతో వెళుతున్న ఒక లారీ ఈ చెక్ పోస్టను ఢీకొనడం వంల్ల ఆది కాస్త విరిగిపోవడం జరిగిందని, వాహన యాజమాని నుండి సుమారు రూ.10వేలు వరకు వసూలు చేసినట్లు సమాచారం. ఇప్పటికైఆ అటవీశాఖ ఉన్నతాధికారులు సమస్య ప్రాధాన్యతను గుర్తించి డబ్బులు వసూలు నిలిపివేయాలని వాహనదారులు ప్రాధేయపడుతున్నారు.



# సమస్యల వలయం చదువుల నిలయం

(మొదటి పేజీ తరువాయి..)

మండల కేంద్రంలోని కేజీవీబీలో గత వారం రోజులకి పైగా నుండి విద్యుత్ మోటార్ పని చేయక పోవడంతో విద్యార్థులు నీటి కోంస అష్టకష్టాలు పడుతున్నారు. బట్టలు ఉతుకుకోవడానికి, విద్యాలయం ఆవరణలోని బాత్‌రూమ్‌లోకి నీటి సరఫరా లేక ఇక్కట్లకు గురి ఆవుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేడని విద్యార్థులు వాపోతున్నారు. స్థానికంగా ఉండి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రత్యేక అధికారి అందుబాటులో ఉండరు అనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

### మెనూ ప్రకారం అందని ఆహారం

స్థానికంగా ప్రత్యేక అధికారి ఉండక పోవడంతో విద్యార్థులకు మెనూ ప్రకారం అందాల్సిన ఆహారం అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వారికి అందించే ఆహారంలో సైతం కోతలు పెడుతున్నారు అని, దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం అటుగా ఇంత వరకు చూడకపోవడంతో ఇక్కడ విధులు నిర్వర్తించే వారిదే ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతోంది అని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ సమస్యలు పరిష్కరించడంతో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

### ప్రత్యేక అధికారి తీరుపై విమర్శలు

ఇక్కడ విధులు నిర్వర్తించే ప్రత్యేక అధికారి తీరుపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యాలయంలో పనిచేసే వారి దగ్గర నుండి విద్యార్థుల వరకు కమాండ్ చేస్తూ ఇక్కడ ఏం జరిగినా బయటికి తెలియకూడదు అని అంతా తానై నడపాలని చూసే ధోరణి, వారంలో సగం రోజులే స్థానికంగా ఉంటారు. విద్యార్థులు సమస్యల పట్ల పట్టింపు లేకుండా వ్యవహరిస్తారు. అనే అపవాది మూటకట్టుకుంటున్నారు దానిలోంటి బయటపడి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుకుంటన్నారు.

### సంబంధిత అధికారులు దృష్టి సారించాలి

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కరించడంతో పాటు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# గిరినేతరుల పట్టాలపై కొర్రీలేలా?

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పట్టికి బయ్యారం మండల కేంద్రంలోతెలంగాణ సాయుధ పోరాట అమరుల స్థూపం ఉంది .అ స్థూపంపై ఉన్న శిలా ఫలకంపై గిరిజన గిరినేతర అమరుల పేర్లు ఉంటాయి. గిరినేతరుల 25మంది చనిపోతే 15మంది గిరిజనులు చనిపోయ్యారు .నాడు గిరిజన చట్టాలు లేవు ప్రజల ముందు ఉన్నది ఒక్కటే అది నిజాంనుండి విముక్తి కావడమే ప్రదాన ఏజెండగా సాగింది.నిజాంనుండి విముక్తి అయిన తర్వాత కూడా గిరిజన చట్టాలు లేవు,గిరినేతరులు ఎవ్వరివద్దనైనా భూమి కొంటె వెంటనే కొన్నవారిపేరుమీద పట్టాఅయ్యేది. 1970కి ముందు ఎమ్మెల్యేలు సమితి ప్రసిడెంట్లు గ్రామపంచాయితీ సర్పంచులు గిరినేతరులు ఉండేవారు. ఈ చట్టం తెలంగాణాలోకి ఎలా వచ్చిందో కాని 1970 తర్వాత గిరినేతరులకు ఇక్కడ భూమిపై హక్కులు లేకుండా చట్టం వచ్చింది అటుతర్వాత అన్ని ఉద్యోగాలు, ప్రజాప్రతినిదులుకూడా గిరిజనులే చివరికి గిరినేతరులు ఓటర్లుగానే మిగిలారు బయ్యారం లాంటి మేజర్ పంచాయితీలో 90శాతం గిరిజనేతరులే ఉన్నా అన్ని పదవులు గిరినులకే ఉండాలని చట్టం చెబుతుంది.గిరిజనేతరులు మెజార్టిఉన్న చోట కూడా ఎలాంటి హక్కులు లేవు,అయితే 1950కి ముందుగానే ఈ ప్రాంతంలోనే ఉన్న గిరినేతరులు నాడుగిరిజనులతో కలిసి పోడు కొట్టుకుని సాగులో ఉన్న గిరినేతరులు, మూడు తరాలు ఇక్కడే ఉన్నట్లుగా అదారాలు చూపాలని ప్రభుత్వ తన నిబందనలో పొందుపర్చడం తో అదారాలు చూపడం కష్టమే ఎందుకంటే నాడు భూమికి శిస్తు కట్టుకోలేదు ఇంటిపన్నులు కూడా కష్టమే ఎందుకంటే దాదాపు గడ్డిగుడిసెలు అప్పుడు కేవలం రెండు మూడు పంచాయితీలే ఉండేవి అయితే ప్రభుత్వం గూగుల్ మ్యాపు అదారంగా పట్టాలు ఇస్తామని చెబుతుంది అలాంటప్పుడు ఈ వివరాలు అవసరలేదు 2005లోపు గిరినేతరులైనా పోడు సాగులో ఉంటే పట్టాలు ఇవ్వవచ్చుకదా అనేది గిరినేతర రైతుల ప్రశ్న.గిరిజన చట్టాలనుతాము వ్యతిరేకించడంలేదు కాని గిరిజన చట్టాలు అమలులోకి రాకముందునుండే ఇక్కడే బతుకుబండిని లాగిస్తున్న గిరినేతరులకుకూడా సమాన హక్కులు ఉండాలనేదే డిమాండ్‌గా చెబుతున్నారు.గిరిజన ప్రజాప్రతినిదులు చట్టసభల్లోకి పోవడానికి గిరినేతర ఓట్లే కీలకం. ప్రభుత్వం గత అరునెలలుగాపోడు దారులనుండి గిరిజన గిరినేతరులనుండి దరఖాస్తు తీసుకుంది అర్‌వో ఎఫ్‌అర్‌హక్కు పత్రాల లబ్దిదారులను ఎంపిక కూడా చేశారు 10లక్షల 50వేల ఎకరాల మేరకు గుర్తించినట్లు సియం యే శాసనసభలో చెప్పిన విషయం విదితమే.అడవిపై గిరిజనులకు హక్కుకూడా లేదని దీనికిఎక్కడో ఒకచోట ఫుల్ స్థాప్‌పెట్టాలని సియం అన్న విషయం విదితమే అయితే గిరినేతరులకు పోడు పై అహక్కులు ఉంటాయా లేదా అనేదే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గిరినేతరులు అర్‌వోఎఫ్‌అర్ హక్కు పత్రాలు పొందటానికి అర్హులుగా కేంద్రం నిబందనలు రూపొందించినా గిరినేతరుల అర్హతలో అదికారులు అనేక అంక్షలు విదించడం వల్ల అనేకమంది గిరినేతరులు దరఖాస్తుకూడా చేసుకోలేక పోయ్యారనే ప్రచారం ఉంది. నిజాంపాలనలో రికార్డులు ఉండవు. 88 ఏండ్ల కింద అడవులను నరికిట్లు కేసులు నమోదుఅయినట్లుగాఉంటేనే సాద్యమని చెప్పడంఅంటేనే గిరినేతరులకు పోడులో హక్కుపత్రాలు రాకపోవచ్చు. నిజాం పాలనలో ఏఏగ్రామాలు ఉన్నాయో అగ్రామాలలో గిరినేతరులు ఎంత మంది ఉన్నారు. నిజాం తుటాలకు బలైనకుటంబాలు చిత్రహింసలు జెల్లపాలైనవారి వివరాలు సేకరిస్తే కొంత ఫలితం ఉంటుంతి తప్ప 80 ఏండ్లకింద పోడు కొట్టినట్లుఅదారాలు ఎలా సాద్యం. గిరినేతరులు తమకు కూడా రాజ్యాంగంలో కల్పించిన హక్కులు ఏజెన్సీలో అమలు చెయ్యాలని అదికారులకు వినతి పత్రాలు ఇచ్చిన విషయం విదితమే .అయితే పోడుహక్కు పట్టాలు గిరిజనులే ఇచ్చి గిరినేతరుల విషయంలో కొర్రీలు పెట్టి ఇవ్వకుండానే ఉంటారా.. అయితే అ ఏజెన్సీలోని గిరినేతర పోడు రైతుల మాత్రం మాకు హక్క పత్రాలు ఇవ్వాలని కోరుతున్నారు.ప్రభుత్వం ఇచ్చె పోడుహక్కు పత్రాలలో గిరిజనేతరులకు చోటు ఉందోలేదో అనేది కొద్దిరోజుల్లోనే తేలనుంది.

# వైభవంగా స్వామివారి తెప్పోత్సవం



**కురవి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి కురవి పెద్దచెరువులో తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను గ్రామంలోని పురవీదుల గుండా ఉరేగించి కురవి పెద్దచెరువు వద్ద పూజలునిర్వహించి స్వామివారి ఉత్సవమూర్తులను హంసవాహనంపై పెద్దచెరువు నందు ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం నందు గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దచెరువు వద్ద ఏర్పాటు చేసిన భాణాసంచా,తెపోత్సవాన్ని విక్షించి ఆనందడోలికలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ బాదావత్ రామునాయక్, సర్పంచ్ నూతక్కి నర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, పండు, వేదపండితులు శ్రీకర్, శ్రీకాంత్,శ్రీనివాస్‌శర్మ,విజయ్‌కుమార్, పుణ్యమూర్తి,రవిజేత, శివుడు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెమీఫైనల్‌కు జయగిరి జట్టు

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 22:**

ఆరూరి గట్లుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ ప్రిమియర్ లీగ్ వర్ధన్నపేట నియోజకవర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో బాగంగా సూపర్ 8లో ఘన విజయం సాధించిన జయగిరి జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. జక్కలొద్ది జట్టుతో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేసిన జయగిరి జట్టు 14ఓవర్లల్లో 5వికెట్లు కోల్పోయి 147 పరుగులు సాధించగా ప్రత్యర్ధి జట్టు 74పరుగులకు 9వికెట్లు కోల్పోయి ఓవర్లు ముగియడంతో 73 పరుగుల తేడాతో జయగిరి జట్టు ఘన విజయం సాదించింది. ఈ సంధర్బంగా గ్రామ సర్పంచ్ బొల్లవేణ రాణి రాజు, ఉపసర్పంచ్ ఎలిమె రమేశ్, జడ్పిసి రేణేకుంట్ల సునీత ప్రసాద్, ఎంపిటిసి పల్లె చంద్రకుమార్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు జట్టుకు అభినందనలు తెలియజేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టదా?

(మొదటి పేజీ తరువాయి..)

మా గోడును పట్టించుకొని మా కుటుంబాలను పస్తులుగా ఉండకుండా చూడండని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులపై సీతకన్ను వేసిందా అనే చందంలా వారి పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కరోనా కష్టకాలంలో సైతం ఎలాంటి భయబ్రాంతులకు గురికాకుండా ప్రజాసేవే పరమావదిగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి తమ ప్రాణాలకు హాని జరుగుతుందో ఏమో అని భయబ్రాంతులకు గురికాకుండా ప్రజలకు అవగాహన, భరోసా కల్పించి సేవలందిందిచిన పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడం బాదాకరమని పలువురు పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను చిన్న చిన్న గ్రామాలను కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ పలువురికి పారిశుద్ధ్య కార్మికులుగా అవకాశం కల్పించిన విషయం విధీతమే ఈ నేపథ్యంలో గత నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో రెక్కాడితే కాని డొక్కాడని పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లబుచ్చుతున్నాయి. కొన్ని చోట్ల పారిశుద్ధ్య కార్మికులు అక్కడక్కడ తమ నిత్యవసరాల కోసం అప్పుల పాలు చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికి ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలల జీతాలను విడుదల చేయడంతో పాటు ప్రతి నెల జీతాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులు కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం

**పినపాక ప్రభాతవార్త:**

మండల పరిధిలోఓని సీతారాంపురం గ్రామపంచాయతీలో బీటీపీఎస్ నుండి పెంట్నగూడెం వరకు రూ.1,98లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ ఎంది సుబ్బారెడ్డి, స్థానిక సర్పంచ్ మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సొసైటీ చైర్మన్ కొండేరు రాము, సర్పంచుల సంఘం అధ్యక్షులు నరసింహారావు, ఉప సర్పంచుల సంగం, పాల్గొన్నారు.

# అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలి

**-జి.మల్లీశ్వరి**

**ఐసిడిఎస్‌సిడిపిఓ**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో అక్షరాభ్యాస కార్యక్రమాలను ఒక పండుగలా నిర్వహించాలని జి.మల్లేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని గోవిందరావుపేట వన్ అంగన్వాడీ సెంటర్‌లో సోలిపురం రియాన్స్ సన్నాఫ్ రాజిరెడ్డి అక్షరాభ్యాస కార్యక్రమం టీచర్ మద్దినేని జయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లీశ్వరి హాజరై మాట్లాడుతూ.. సామూహిక అక్షరాభ్యాసాలను అట్టహాసంగా నిర్వహించాలి సూచించారు. కార్యక్రమాలను చూసి ఇతర తల్లులు తమ పిల్లలను వెంటనే అంగన్వాడీ సెంటర్‌లో



అక్షరాభ్యాసం చేయించేందుకు కార్యోన్ముఖులు కావాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను పిల్లలు తల్లిదండ్రులు గర్భవతులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పులుసు లక్ష్మి, ఆ ప్రాంత గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# శునకాలు స్వైరవిహారం



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** మండలంలోని శునకాలు స్వైరవిహారం చేస్తున్నాయి. స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో కన్నాయిగూడెం మండలంలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగింది. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అటు వాహనాదారులను ఇటు బాటసారులను ముప్పు తిప్పలు పెడుతున్నాయి. దీంతో వాటి నుంచి తప్పించుకునే క్రమంలో పలువురు వాహనదారులు ప్రమదాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. కొన్నేళుగా కుక్కల సంఖ్యను నియంత్రిచడంపై పంచాయతీ పాలకవర్గం, అధికారులు దృష్టి సారించపోవడంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. గుంపులుగా తిరుగుతున్న కుక్కల కారణంగా బిక్కుబిక్కుమని సంచరించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శునకాల బెడద నుంచి కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్

**చిల్పూర్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** మండలంలోని పల్లగుట్ట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షుడు కన్నెబోయిన రాజు మాతృమూర్తి కన్నెబోయిన లచ్చమ్మ మరణించగా ఆమె భౌతికకాయాన్ని జడ్పీచైర్మన్‌పాగాల సంపత్‌రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పల్లగుట్ట గ్రామశాఖ అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి, ఇతర నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌ది రాక్షస పాలన ..!




**తాడ్వాయి, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కేసిఆర్ రాక్షస పాలన సాగిస్తున్నాడని బిజేపీ జిల్లా అద్యక్షుడు చింతల పూడి భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. తాడ్వాయి మండలంలోని మేడారం లో మండల పార్టీ అధ్యక్షుడు మల్లెల రాంబాబు అధ్యక్షతన జిల్లా , మండల కార్నర్ మీటింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజా ఘోష బిజేపీ భరోసా అని ప్రజలకు యాదికి ఉంచుకోవాలని అన్నారు. మేడారం బూత్ స్థాయిలో నిర్వహించిన ఈ సమావేశానికి పెద్ద ఎత్తున యువకులు హాజరుకావడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని, కుటుంబ పాలనగా మారిందన్నారు. మేడారం కేంద్రంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ జాతరకు అధికారం వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్నా కేసిఆర్ రాకపోవడం సిగ్గుచేటుగా మారిందని అన్నారు. అతని కంటే ముందు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ సీఎం దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ పరిపాలనలో సీఎం చంద్రబాబు అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను వెచ్చించారన్నారు. కానీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసిఆర్ సమ్మక్క సారలమ్మ దేవతలను మర్చిపోయారని అన్నారు. అంతేకాకుండా జాతర అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని నిధులు మంజూరు చేయాలని కోరినప్పటికి కంటితుడుపుగా రూ.75కోట్లు ఇచ్చి చేతులుదులుపుకున్నారన్నారు. అంతేకాకుండా ప్రజలను మభ్యపెడు తున్న వాగ్ధానాలను చేస్తూ నిద్రపుచ్చుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి హారిగోస పెడుతున్నారని అన్నారు. బిజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతున్నారని టిఆర్ఎస్ పరిపాలనలో విసుగు చెందారని అన్నారు. టిఆర్ఎస్ కాస్తా .. బిఆర్ఎస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే మోడీ పరిపాలన రావాల్సిందేనని అన్నారు. కేసిఆర్ కొత్త ఆలోచనలతో కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకుంటానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, కమ్యూనిస్టుల పొత్తు .. కుష్టు వ్యాధి లాంటిదని అన్నారు. బిఆర్ఎస్ పాలనకు నూకలు చెల్లాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కృష్ణవేణి నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరి నరేష్, జిల్లా సీనియర్ నాయకురాలు మేడిశెట్టి ఒమ్రా, మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి లక్ష్మణ్, ములుగు మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, గిరిజన మోర్చా జిల్లా అద్యక్షులు చందా మహేష్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షులు సిద్దబోయిన పాపారావు, కాలం శ్రీను, డాక్టర్ కొంతబత్తుల లక్ష్మణ్, యువమోర్చా మండల అద్యక్షుడు బీరు ప్రశాంత్, తాడ్వాయి గ్రామకమిటీ అధ్యక్షులు ఆళ్ల నవీన్, బూత్ అధ్యక్షుడు వల్లబు కిరణ్, కాలవుపెల్లి బూత్ అధ్యక్షులు సిద్ధబోయిన నారాయణ, నాయకులు కొప్పుల సుధాకర్, పోరిక వెంకటరాం, మేడారం వార్డుమెంబర్ జవహార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా వెంకట్రావ్



**చిల్పూర్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి ఇన్‌చార్జి ఈవోగా నెక్కంటి వెంకట్రావ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్బంగా ఆలయ అర్చకులు, సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు. వెంకట్రావ్ ఆలయ విశిష్టతను అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26నుంచి మార్చి 5వరకు జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయం అర్చకులు, సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ




**జఫర్‌గడ్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** మండలంలోని కూనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్60మంది విద్యార్థులకు స్టడీ మేటిరియల్‌ను అందచేశారు. ఈ స్టడీమెటీరియల్‌ను ఉపయోగించుకుని వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాత పల్లె రాజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, ప్రభాకర్, స్వరూపరాణి, రాజేందర్, అనిల్, వేణు, విజయశ్రీ, సిరాజ్, కరుణశ్రీ, శంకర్,ఉమా తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు చేయూత



**పాలకుర్తి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దతండా కె లో గత 3నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్న బానోతు మురళి, స్వర్ణ కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య పేరుమీద ఒక్కొక్కరికి రూ.1.25లక్షలు మొత్తం రూ.2.50లక్షలు 15సంవత్సరాల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది. ఇంకా 50వేల రూపాయలు వారి అబ్బాయి ఆధార్ నెంబర్ రాగానే వారిపేరుమీద బుధవారం డిపాజిట్ చేయడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే మరింతసహాయం చేయాలని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

పరకాల వార్త

# ఛాంపియన్షిప్‌లో ఎల్ఐసి ఉద్యోగి శ్రీహరి ప్రతిభ

పరకాల, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో ఎల్ఐసి ఉద్యోగి శ్రీహరి ప్రతిభ కనబర్చారు. ఈ నెల 16 నుంచి 19 వరకు హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర నగరంలోని ద్రోణాచార్య అథ్లెటిక్స్ స్టేడియంలో జరిగిన నాల్గవ జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్-2023 పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున ఎల్ఐసి పరకాల బ్రాంచ్ ఉద్యోగి బలభక్తుల శ్రీహరి పాల్గొని, 110 మీటర్ల హర్డిల్స్ విభాగంలో సిల్వర్ మెడల్(రజిత పథకం) 400 మీటర్ల హర్డిల్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి, స్వర్ణ పథకము కైవసం చేసుకొని జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేశారు. రెండ పతకాలు సాధించిన బలభక్తుల శ్రీహరిని నేషనల్ మాస్టర్స్



అథ్లెటిక్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సురేష్‌కుమార్ శర్మ, జనరల్ సెక్రటరీ రాంపాల్‌శర్మలు శ్రీహరిని అభినందించారు. విశేష ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి, మే నెల 2023లో సౌత్ కొరియాలో జరిగే అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించిన శ్రీహరిని తెలంగాణ రాష్ట్ర నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ శాశ్వత అధ్యక్షులు శ్రీమరి ప్రతిభను కొనియాడారు. సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో పతకాలు సాధించిన శ్రీహరిని మేనేజర్ శ్రీకేఎస్ ఇలంగోవన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా పథకాలు సాధించి, భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు రమ, బి.రాజ్‌కుమార్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఏ.అరుణమిత్ర, ఆర్. భగవాన్‌కుమార్, వి. చాణక్యగుప్తా, సిహెచ్ పాపిరెడ్డి, ఏజెంట్స్ సంఘం తరుపున శ్రీబూర బాబు, అశోక్‌రావు, యుగేంద్రాచారి, శ్రీమరిని సన్మానించారు. పరకాల కార్యాలయ సిబ్బంది, అధికారులు పలువురు, ఏజెంట్లు మిత్రులు శ్రీహరిని అభినందించారు.

## వైఎస్సార్‌టీపీలో చేరికలు

పరకాల, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



పరకాల మండలం పోచారం గ్రామంలో వైస్సార్ తెలంగాణ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేషంగౌడ్, సమక్షంలో వివిధ పార్టీ నుండి వైఎస్ఆర్ టీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మల్లేషంగౌడ్ మాట్లాడుతూ వైఎస్ షర్మిల తెలంగాణ ప్రజల కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై వైఎస్సార్ తెలంగాణ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వైఎస్ఆర్ పాలన మళ్లీ రావాలంటే షర్మిలతోనే సాధ్యమని అన్నారు. దేశంలో తొలిసారిగా ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, 108 భూమిలేని నిరుపేదలకు ఆరు లక్షల ఎకరాలను భూ పంపిణీ, నలభై లక్షల మందికి పక్కా ఇల్లు అందించిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మళ్లీ రావాలంటే షర్మిలతోనే సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో షర్మిల నాయకత్వంలో పరకాల గడ్డపై వైస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు. అనంతరం పోరాం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. భర్తీ ప్రశాంత్‌కు అధ్యక్షుడిగా మంద కుమారస్వామిని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బండి రవి, బీర్ల సాంబయ్య, బీర్ల రఘుపతి, నీరటి సంపత్, లోకాబోయిన రాజు, మంద నేష్, పల్లెబోయిన రాజేందర్, మంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)



రాయపర్తి మండలం లో ని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటీవల గట్ల సోమయ్య ఇటీవల అనారో గ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక నర్సంపేట సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరిరెడ్డి, పీఏసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు పరుపాలి రవీందర్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాయపర్తి, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

రైతులు పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ఊకల్ గ్రామంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువుల వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామంలో నిర్వహించే పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి, రాయుడు, ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, డైరెక్టర్లు కుందూరు యాదగిరిరెడ్డి, ఎండి ఉస్మాన్, సూపర్‌వైజర్లు బహదూర్‌రాయ్, సర్పంచ్ కుంచారపు హరినాథ్, పశువైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్, కొండాపూర్ జేవీవో లక్ష్మయ్య, వీఏ శృతి బాధ్య, గోపాల మిత్రలు సీహెచ్ రమేష్, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదులపై వరుస దాడులు శోచనీయం

**- పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్**

పరకాల, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

రాజ్యాంగం ప్రకారం పౌరుల హక్కును రక్షిస్తున్న న్యాయవాదులపై వరుసగా జరుగుతున్న దాడుల పట్ల పరకాల బార్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేశారు రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది నారకపాక సురేందర్‌పై నల్గొండలో జరిగిన దాడి సంఘటనపై పరకాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుదవారం న్యాయవాదులు తమ విధులకు గైర్హాజరు ఆందోళన తెలిపారు. అనంతరం పరకాల కోర్టు ఎదుట న్యాయవాదులు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. అనంతరం పరకాల బార్ అసోసియేషన్



అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో న్యాయవాధులంతా హాజరై న్యాయవాది నారపాక సురేందర్‌పై జరిగిన దాడిని ఖండించారు. వృత్తి, ధర్మం కోసం కేసులు వాదిస్తున్న న్యాయవాదులపై ఇటీవల వరుస దాడులు జరుగుతుండడం గర్హనీయమని, రాజ్యాంగంలో ప్రజల హక్కులను పరిరక్షించే పవిత్ర వృత్తిలో ఉన్న న్యాయవాదులపై దాడులు జరిగితే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సమావేశంలో ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయవాదులు రక్షణ చట్టం అమలులో ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నారని సమావేశంలో ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించాలని బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. న్యాయవాది నారాపాక సురేందర్‌పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి, ఒంటేరు రాజమౌళి, వి.చంద్రమౌళి, కే.శ్రీనివాస్, బందెల స్వామి, దొగ్గెల రమేష్, జీ.రాజు, జీ.రాహుల్, విక్రమ్, పి.వేణుమాధవ్, లక్కర శంకర్, కే. సురేష్, ఏ.కార్తిక్, జీ.ప్రవీణ్, మచ్చా వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

పరకాల, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

భారతీయ జనతా పార్టీతోనే దేశం అభివృద్ధిలో నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ పరకాల కూరగాయల మార్కెట్ 43వ బూత్ శక్తి కేంద్రం ఇంచార్జి 21వ వార్డు కౌన్సిలర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్‌లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ



పేరుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పేరును పక్కనపెట్టి స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్ నామకరణం చేసుకొని తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయని కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ స్థాపించి ఏం సాధిస్తారని దుయ్యబట్టారు. సొంత రాష్ట్రంలో ఏసీడీ చార్జీలు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తానని హామీ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందకుండా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, పరకాల నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, బిజెపి నాకులు దుబాసీ వెంకటస్వామి, మాజీ చైర్మన్ రాజభద్రయ్య, కుక్కల విజయ్, ధర్నా నారాయణదాస్, కానుగోల గోపినాథ్, సంఘ పురుషోత్తం, కల్కి రాజు, పైండ్ల రంజిత్, బొచ్చు సంపత్, బొచ్చు సుమన్, బూత్ అధ్యక్షుడు వెల్లండి హేమలత, ప్రధాన కార్యదర్శి పెగడ నకీత్, పాలకుర్తి తిరుపతి, బొల్లెల రాజ్‌కుమార్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చంబల్ ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ ఆధ్వర్యంలో డీలర్ మీట్

పరకాల, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త)

ప్రముఖ ఎరువుల కంపెనీ అయినటువంటి చంబల్ ఫర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పరకాల లలిత కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన రిటైలర్స్ డీలర్ మీట్‌లో భాగంగా శాయంపేట పరకాల భూపాలపల్లి నడికూడ, దామెరా, రేగొండ పలు మండలాలకు చెందిన ఫర్టిలైజర్ షాప్ డీలర్లతో రిటైలర్ డీలర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంబల్ కంపెనీ యాజమాన్యం ఆర్ఎం, సేల్స్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కంపెనీకి సంబంధించిన ఎరువుల వివరాలను, ఎంపెనీ వారి ఉత్పాదనల గురించి డీలర్లకు వివరించారు. ప్రస్తుతం ఫర్టిలైజర్స్ కంపెనీలు, చంబల్ కంపెనీ బిర్లా గ్రూపుకు చెందిన కంపెనీ అని ఈ కంపెనీ ఉత్పాదనలన్నీ నాణ్యతగా ఉంటాయని తెలిపారు. పరకాల పరిధిలోని అరుణ ఫర్టిలైజర్ డిస్ట్రిబ్యూటర్ గందె వెంకటేశ్వర్లు, కంపెనీ ప్రతినిధుల సమక్షంలో శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా అరుణ ఫర్టిలైజర్స్ ప్రొపేటర్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంబల్ కంపెనీ బిర్లా గ్రూపుకు సంబంధించిన చాలా పెద్ద కంపెనీ అని వీరు ఉత్పాదనలన్నీ చాలా నాణ్యత కలిగి ఉంటాయని ముందు తరాల వారికి వ్యవసాయపరంగా రైతులకి నూతన ఎరువులను పురుగుమందులను సరమైన ధరల్లో అందించే కంపెనీగా భావిస్తున్నానని డీలర్ల సహాయ సహకారాలు కంపెనీకి ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

# యువతకు ఉపాధి కల్పనకు కృషి

**-రానున్న ఏడాదిలో రెండు వేల మంది యువతకు ఉపాధి - ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

యువతకు ఉపాధి కల్పనకు వారిలో నైపున్యాల అభివృద్ధికి టాస్క్ సంస్థ కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్, హన్మకొండ బస్టాండు సమీపంలోని భద్రుకా డిగ్రీ కళాశాల ఆవరణంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ స్థానిక యువతకు శిక్షణ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఉపాధి పొందేందుకు కావాల్సిన నైపుణ్యాలను టాస్క్ ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు వివరించారు. జిల్లాలో ఐటి అభివృద్ధి కోసం ఐటి మంత్రి కేటిఆర్‌ని కలిశామని ఎన్ఐటి సమీపంలో రెండు ఎకరాల్లో ఐటి టవర్స్ ఏర్పాటునకు వారు సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. ఇప్పటికే టేక్ మహేంంద్రా, షాఫ్ట్ పాత్, జెన్‌పాక్ సంస్థలు వరంగల్‌లో వారి ఐటి కార్యాలాపాలను ఏర్పాటు చేయగా వచ్చే నెలలో మైండ్ ట్రీ సంస్థ సైతం వరంగల్ వారి ఐటి కార్యాలయాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. కేంద్రంగా తమ నిరుద్యోగులు, ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హన్మకొండ జిల్లాకు చెందిన దాదాపు వెయ్యి మందికి ఇప్పటికే ఉపాధి అవకాశాలు టాస్క్ ఆధ్వర్యంలో కల్పించినట్లు టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హ తెలిపారు. స్థానిక




శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అభ్యర్థన మేరకు ఇప్పటికే హన్మకొండలో టాస్క్ కేంద్రాన్ని ఏర్పటు చేయగా, నూతనంగా మరో ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా నెలలో 200 నుంచి 300 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐటి, నాన్ ఐటి విభాగాలకు సంబంధించిన శిక్షణతో పాటు నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం, సహకారం అందించనున్నామని అన్నారు. ఎటువంటి సమాచారం కోసమైనా టాస్క్ ప్రాంతీయ కేంద్రం 8886016377 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌హెచ్ నెక్స్ సంస్థ ప్రతినిధులు అరవింద్‌కుమార్, టాస్క్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరె కులస్తులారా మెల్కోండి లేదా మోసం జరుగుతుంది

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆరె కులస్తులారా మెల్కోండి లేదా మోసం జరుగుతుందని లింగంపెల్లి కిషన్‌రావు పెట్టే మీటింగ్‌లకు ఆరె సంక్షేమ సంఘటనకు సంబంధం లేదు, ఎవ్వరు హాజరు కాకూడదని ఆరె సంక్షేమ సంఘ భవనంలో హనుమకొండ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హింగె శివాజీ అన్నారు. చత్రపతి శివాజీ మహరాజును దూషించడం వలన, కుల సంఘ నాయకులకు దుర్భాషలాడడం వలన ఓబీసీ సమస్యను తప్పుదారి పట్టించడం వలన, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీకి సమాచారం



లేకుండానే తన వ్యక్తిగత ఎజెండా కార్యక్రమాలు చేయడం వలన కులాన్ని ఆయోమయం చేసే పనుల వలన, సంఘ ప్రతిష్టను దిగజార్చే చర్యల వలన ఇలా అనేక కారణలతో శ్రీ లింగంపల్లి కిషన్‌రావు గతంలోనే స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవి నుండి తొలగించి చెట్టుపల్లి శివాజీ నేతృత్వంలో తరిగి స్టీరింగ్ కమిటీ నూతన చైర్మన్‌ను ఎన్నుకోవడం జరిగింది. అయినప్పటికి తన పద్దతి మార్చుకోకుండా సంఘానికి నష్టం జరిగే విధంగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిందె శ్రీనివాస్, కొల్లూరి కండెరావు, కుడ్ల మనోహర్‌రావు, పేర్వాల లింగమూర్తిలోనే, దీపక్‌జి, వాడికారి లక్ష్మణరావు, సిరిసె చందర్‌రావు, సుకినె సుధాకర్, హింగె భాస్కర్, నాగుర్ల కృష్ణమూర్తి, కుసుంబ శ్రీనివాస్, వాడికారి రాజు, అంబరగొండ అనిల్, కౌడగాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుంది: చీఫ్ విప్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తోందని కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుదవారం కాజీపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష కిట్లను అందించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమన నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 2022-23 విద్యాసంవత్సరానికి సంబందించిన పదవ తరగతి పరీక్షలు రాసే 900 మంది విద్యార్థులనందరికీ బీఆర్ఎస్ నాయకులు సంతోష్, రాజకుమార్ సౌజన్యంతో ఎగ్జామ్స్ కిట్స్ అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజిత్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, స్థానిక కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికతో సన్నద్ధం కావాలి

**IO తరగతి ఫలితాల్లో ములుగు ప్రథమ స్థానంలో నిలవాలి**

**ములుగు డీఈఓ జి. పాణిని**

ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

విద్యార్థులు పరీక్షలంటే భయం వీడి ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధమై ములుగు జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లో ఉండాలని డీఈఓ జి. పాణిని తెలిపారు. 10 వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు బుధవారం ప్రారంభమైన సందర్భంగా ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష పూర్తయిన తర్వాత ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. 10 వ తరగతి అనేది కీలకమైనటువంటి ఘట్టం అని దానిని పరిపూర్ణం చేయడంలో విద్యార్థులు శక్తివంచన లేకుండా ప్రిపేర్ కావాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి 15 రూపాయల విలువగల పౌష్టికాహారంతో కూడినటువంటి అల్పాహారం విద్యార్థులకు విధిగా అందించాలని ప్రధానోపాధ్యాయులకు ఈ



సందర్భంగా తెలిపారు. ఈ నెల 25 వ తారీఖు రోజు నిర్వహించే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అన్ని విషయాలను చర్చించాలని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తయిన తరువాత సమాధాన పత్రాలు దిద్ది వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, విద్యార్థుల స్థాయిని బట్టి ఏబిసి గ్రూపులుగా విభజించి అభ్యసనలో వెనుకబడిన టువంటి విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా డీఈఓ వెంట సమగ్ర శిక్ష క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, ఏసిజిఈ అప్పని జయదేవ్, డిసిఈబి సహాయ కార్యదరి ్వ విక్రం రాజ్ తదితరులు పాల్గొన్నారు.




# 133 కోట్లతో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**-భారీ బహిరంగ సభకు ఏర్పాట్లపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష**

**-పర్యటన విజయవంతం కోసం మండలాల వారిగా ఇంచార్జీల నియామకం**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఈ నెల 27న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, పురపాకల, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కల్లకుంట్ల తారకరామరావు స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని వేలేరు మండలానికి రానున్నారని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని చిల్పూరు, వేలేరు దర్మసాగర్ మండలాల్లోని కరువు పీడిత ఎత్తైన గ్రామాలకు సాగునీరు అందించడం కోసం తెలంగాణ ఆపర భగీరథుడు తెలంగాణ జాతిపిత, సీఎం కేసిఆర్ ఆశీస్సులతో రూ. 133 కోట్ల అంచాన వ్యయంతో మంజూరు అయిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు గౌరవ రాష్ట్ర మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు జరుగనున్నాయని ఈ పర్యటన విజయవంతం కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్- హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీలు, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, జడ్పి చైర్మన్లు సంపత్‌రెడ్డి, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయకాన్ఫరెన్స్‌లో ప్రసంగించేందుకు ఆచార్య వెంకట్రామరెడ్డికి ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :



కేయూ భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య బి.వెంకట్రామరెడ్డికి ధర్మపురి, తమిళనాడులోని పెరియార్ యూనివర్శిటీ పీజీ సెంటర్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఇండియన్ స్పెక్ట్రో ఫిజిక్స్ అసోసియేషన్ వారిచే ఆహ్మానం అందించారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశం ఈనెల 23, 24తేదీలలో జరుగునని, సైన్స్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ ఇట్స్ అడ్వాన్స్మెంట్ ఇన్ రీసెంట్ ట్రెండ్స్ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వ విద్యాలయాల నుంచి పరిశోధన సంస్థల నుంచి అధ్యాపకులు, శాస్త్ర వేత్తలు పాల్గొంటారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ కాన్ఫరెన్స్‌లో మొదటి రోజు సమావేశంలో ప్రసంగించడానికి ఆహ్వానం వచ్చినట్లు ఆచార్య బి.వెంకట్రామరెడ్డి తెలిపారు. దాదాపు 26జాతీయ, అంతర్జాతీయ సమావేశాల్లో ఆహ్వానం మేరకు ప్రసంగించారు. ఆచార్యవెంకట్రామరెడ్డి ఇప్పటివరకు 54సమావేశాలు హాజరయ్యారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :



కేయూ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌కు పంజాబ్‌లోని లాండ్రాన్ మొహాలీలో చండీగర్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, ఇండియన్ టూరిజం హాస్పిటాలిటీ కాంగ్రెస్ ఈనెల 23, 24తేదీలలో జరుగు సస్టెనేబుల్ డెవలప్‌మెంట్ త్రు టూరిజం ఫుడ్, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ అనే సెమినార్‌లో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఇన్ హాస్పిటాలిటీ ఇండస్ట్రీ ఎ రివ్యూ అనే అంశంపై మాట్లాడాడానికి ఆహ్వానం అందినట్లు డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు.

# ఇందిరమ్మ పాలనను భలపరుద్దాం.. రైతు రాజ్యాన్ని స్థాపిద్దాం

**- మాజీ ఎమ్మెల్యే దొంతి**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

రాభోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో అందరికి సమన్యాయం జరిగే విధంగా పాలన కొనసాగే ఇందిరమ్మ పాలనను భలపరుద్దాం అందరికి అన్నం పెట్టే రైతు రాజ్యాన్ని స్థాపిద్దామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం మండలంలోని దస్తగిరిపల్లి, ముచ్చింపుల, రంగాపురం, ధర్మరావుపల్లి, బోల్లోనిపల్లి గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే దొంతి హాత్‌సే హాత్ జూడో పాదయాత్రను కొనసాగించారు. ఆయా గ్రామాలకు పాదయాత్ర ద్వారా చేరుకున్న దొంతికి మహిళలు ఆయా కులవృత్తుల వ్యక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి సంబందించిన వ్యక్తులను అప్యాయంగా పలకరించిన దొంతి ప్రజల సమస్యలను గోడును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు యూపిఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించారని రాజీవ్‌ఆరోగ్యశ్రీ పేరుతో వైద్య సేవలు అందిస్తే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు ఖరీదైన వైద్యం కరువై పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు



రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ క్రింద 12వేల కోట్లు బకాయిపడిందని దీంతో కార్పొరేట్ వైద్యం అదునుగా పేద ప్రజలకు అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పార్టీ పేరు మార్చే విధి విధానంపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలు, ప్రజా సమస్యల పరిష్కారంపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాభోయేది అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఇందిరమ్మ ఆదర్శవంతమైన పాలన అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిమ్మట అన్నదాతలకు నేరుగా ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు భారమైన రుణవిముక్తులను చేస్తామన్నారు. పండించిన పంటకు ముందుగానే గిట్టుబాటు ధరలు నిర్ణయించి జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తామన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక భీమాను అనతి కాలంలోనే అందించే విధంగా ప్రణాళికలు తీసుకొస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు గత 9 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నాయని దేశంలో ప్రధాని మోడి పాలన, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తుందని ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు చరమ గీతం పాడాలని ఆయన కోరారు. అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకుల్లోని ముఖ్యమైన వంట గ్యాస్ బండాను కేవలం 500 రూపాయలకే అందిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, జిల్లా నాయకులు, వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తమ సురేష్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే వివాహ దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి - స్వప్న దంపతుల వివాశ రోజును పురస్కరించుకొని పట్టణంలోని అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అలాగే నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో ధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు బీఆర్ఎస్ పాలకమండలి తరుపున 30వేల విలువ గల బ్యాటరీని ఆలయానికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోన యువరాజు, రావుల సతీష్, పెండ్యాల యాదగిరి, రాయరాకుల సారంగం, ఎండి. నబీ, ఇర్ఫాన్, ఎండి. అజీమ్, మారెపెల్లి అశోక్, సంపంగి సాలమ్మ, గడ్డం శ్రీను, శివకోటి, కుమార్, నరేందర్, పెండ్యాల యాదగిరి, రామకృష్ణ ఎండి. ఉస్మాన్, అప్పల సుదర్శన్, మధ్యల సాంబయ్య, ఐలోని శ్రీనివాస్, పోతురాజు బాబు, రమేష్, సుందరగిరి క్రాంతికుమార్‌గౌడ్, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ఆరె జాతికి కిషన్‌రావు క్షమాపణ చెప్పాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

ప్రపంచం గర్వించదగ్గ వీరుడు స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహరాజ్‌ను అనుచిత వాఖ్యలు చేసిన లింగంపెల్లి కిషన్‌రావు శివాజీ మహరాజ్‌తో పాటు ఆరె కులానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు హింగ్లె శివాజీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆ సంఘం మండల అధ్యక్షుడు నాగంపెల్లి కిరణ్ అధ్యక్షతన ఆరె కుల ప్రత్యేక సమావేశం బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శివాజీ మాట్లాడుతూ ఆరె జాతికి నష్టం జరిగే చర్యలకు పాల్పడుతున్న మాజీ ఆరె కమిటీ రాష్ట్ర సభ్యుడు లింగంపల్లి కిషన్‌రావును గతంలోనే పదవి నుండి తొలగించడం జరిగిందన్నారు. అయినప్పటికి తన వక్ర బుద్ధి మార్చుకోకుండా కులానికి నష్టం జరిగేవిధంగా ఏదో ఒకవిధమైన ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. ఆరె కుల బాంధవులు ఎక్కడికక్కడ కిషన్‌రావు మోసాలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో ఆరె కులానికి ప్రభుత్వం కేటాయించిన ఎకరం భూమిని కులానికి దక్కకుండా ప్రయత్నాలు చేస్తూ కులాన్ని ఇబ్బందికి గురి చేస్తున్నాడన్నారు. తన వక్రబుద్ధిని చూపించుకునేందుకు అనేక సభలు పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అలాంటి సభలకు



కుల బాంధవులు హాజరు కాకుండా ఉండాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో ఇలాంటి వ్యక్తుల ప్రవర్తన మార్చుకోకుంటే తీవ్ర పరిణామం తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా ఆరె సంక్షేమ సంఘం, అనుబంధ కమిటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ముఖ్య సలహాదారు హింగోలి వీరన్న, మోహన్‌రావు, యాదగిరి, కమలాకర్‌రావు, వీరన్న, శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి కూలీలకు పనులు కల్పించాలి

**- ఏపీడీ సాయిచరణ్**

**ఖానాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



మండలంలోని ఉపాధిహామి పనులను గుర్తించి ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వీరమల్ల సాయిచరణ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయములో డివిజన్ పంచాయతీ అధికారి కీర్తి ప్రభాకర్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో మండలములో చేపడుతున్న ఉపాధిహామి పనులపై బుదవారం గ్రామాల వారిగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి చరణ్ మాట్లాడుతూ ప్రతి నర్సరీలో ఆరు వేలకు తగ్గకుండా మొక్కలను పెంచాలన్నారు. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా మిషన్ కాకతీయలో పనులు చేయని చెరువుల్లో పూడిక(మట్టి) తీయటం, కట్టలు, తూములు మరమ్మత్తు చేయడం వంటి పనులను ఉపాధిహామి కూలీలతో చేపించాలన్నారు. మాస్టర్ల ఆన్‌లైన్ నమోదులు పెండింగ్ లేకుండా చేసుకోవాలన్నారు. క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాట్లు ఈ నెలలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపివో పెసరగొండ రవి, ఏపీవో సునీత, ఈసీ అరుణ్‌కుమార్, టీఏలు పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిరుపేదలకు వరం



**దుగ్గొండి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు నిరుపేదలకు వరం లాంటిదని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో బుదవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కంటిచూపు మందగించిన వెంటనే కంటివెలుగు కార్యక్రమానికి వచ్చి పరీక్షలు చేయించుకొని కళ్లజోళ్లను తీసుకోవాలన్నారు. కళ్లల్లో నలకలు పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ఉపసర్పంచ్ జంగ రాజిరెడ్డి, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి మమత మోహన్, డాక్టర్ విజయ్‌కుమార్, గుడిపెల్లి ధర్మారెడ్డి, శ్యామ్‌సుందర్, బొమ్మగాని శ్రీనివాసరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మురహరి, కంటివెలుగు సూపర్‌వైజర్ గొడిశాల భాస్కర్‌గౌడ్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి చేయూత

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



మండలంలోని బోడ మాణి క్యతండాలో యువతి వివాహానికి కాంగ్రెస్ నాయకులు చేయూత నందించారు. గ్రామానికి చెందిన తేజావత్ సరిత బానోతు రామ్‌కోటిల వివాహ వేడుకలు ఈ నెల 24న జరుగనున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ ఎస్టీసెల్ అద్యక్షుడు బోడ వీరన్ననాయక్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి క్వింటా బియ్యంతో పాటు నగదు అందించి వారిని ముందస్తుగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానియులు ఎల్ రాజు, బోడ మోహన్, భూక్య బాలాజీ, వెంకట్, గిరిబాబు, భద్రయ్య, దయాకర్, గోవిందు, చిన్నయ్య, యాకూబ్, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపంథా మార్గం ద్వారానే భారత ప్రజల విముక్తి సాధ్యం

**– సిపిఐ(ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చంద్రన్న**

**నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

భారత పెట్టుబడిదారి వ్యవస్థను, భూస్వామ్య లక్షణాలను, ఆర్థిక అసమానతలను, దోపిడి, పీడన అణచివేత, వివక్షత లేని సమాజ ఏర్పాటుకు భారత ప్రజలంతా ప్రజా పంథా మార్గంలో పయనించడం ద్వారానే విముక్తి సాధ్యమని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న తెలిపారు. మంగళవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఫిబ్రవరి 22 సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాని అంబానీ టాటా బిర్లా వెంటి పెట్టుబడిదారుల పంచన చేరి భారత ఆర్థిక వ్యవస్థను పూర్తిగా దోచుకోవడం వల్లనే దేశంలో ఆర్థిక అసమానతలను పెరిగిపోతున్నాయన్నారు. నూతన ప్రజాతంత్ర విప్లం కోసం ప్రజాపంథా మార్గంలో పయణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు చిర్ర సూరి, మాడ అశోక్, అడ్డూరి రాజు, అలువాల సురేష్, కోడెం సారంగం, కందిక రమేష్, కత్తుల కొమురయ్య, మనోహరచారి, రాజేందర్, జవహర్‌లాల్, వీరారెడ్డి, సొరపు ఎల్లన్న, చొప్పరి నర్సింహస్వామి, దార లింగన్న, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర కమిటీలో ఐదుగురికి స్థానం

**రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా గంట సంజీవ రెడ్డి**
**కందాల రామయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఒజ్జ తిరుపతి**
**అంగోతు రాజు, కార్యదర్శులుగా అంగోతు రాజు, వీరెందర్**







**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర కమిటీలో ములుగు మండలం నుండి ఐదు గురు ఉపాధ్యాయులకు స్థానం దక్కింది. రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షులుగా గంట సంజీవ రెడ్డి, కందాల రామయ్య, రాష్ట్ర ఉపాధ్య క్షులుగా ఒజ్జ తిరుపతి, అంగోతు రాజు, రాష్ట్ర కార్యదర్శిగా ఎ న్ . వీరెందర్‌లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావులం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు ములుగు మండల అధ్య క్షులు కంచు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్యల ఆధ్వర్యంలో ములుగు జిల్లా అధ్య క్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డిలు, ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డిలు నియామక ఉత్తర్వులు అందజేశారు. కాగా తమపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వా నికి, జిల్లా నాయకత్వానికి, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి**



**ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 22 ,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సధి ్వనియోగం చేసుకోవాలని ఏటూర్‌నాగారం సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి కోరారు. బుధ వారం మండల కేంద్రంలోని హెల్త్ సబ్ సెంటర్ నందు ప్రారంభించిన కంటి వెలుగు కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో జనవరి 19 నుంచి జూన్ 15 వరకు వంద రోజులు ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు. పంచా యతీల వారిగా వైద్య సిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. అక్కడికక్కడే అద్దాలు, రీడింగ్ గ్లాస్‌లు అందజేస్తారని తెలిపారు. ప్రత్యేకంగా కంటి అద్దాలు అవసరమైన వారికి ములుగు వైద్య ఆరోగ్య శాఖకు పంపిస్తారని, చిన్న చిన్న కంటి సమస్యలు ఉన్న వారికి ఉచిత మందులు అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,వైద్య సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన మిలిషియా సభ్యులు



**ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:**
ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీలోని ముగ్గురు మిలిషియా సభ్యులు సిద్ధాంతాలకు,
కట్టుబాట్లకు విసిగి పోయి ప్రధాన స్రవంతిలో చేరేందుకు బుధవారం ఏటూర్‌నాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీత్ ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ సంకీత్ మిలిషియా సభ్యుల వివరాలు తెలిపారు. ఏఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ..01, మద్ది అదామ అలియాస్ కమలేష్ వయస్సు 32 సంవత్సరాలు, ఎస్టీ కులానికి చెందినవాడని, సీపీఐ మావోయిస్టుగా భీజాపూర్‌జిల్లా, ఊసూరు బ్లాక్‌కు చెందిన జన నాట్య మండలి/ చైతన్య నాట్యమండలి వింగ్ కమాండర్ ఆర్/ ఓ కస్తూరు పాడు గ్రామంలో పని చేస్తున్నట్లు తెలిపారు. 02. సుంకరి నారాయణ తండ్రి బుచ్చయ్య వయస్సు 30 సంవత్సరాలు సీపీఐ మావోయిస్టు పార్టీ, నాయక్‌పోడ్ కులానికి చెందినవాడని, ఆర్/ ఒపూజారి కంకేర్ గ్రామం,, ఉసూర్ బ్లాక్, భీజాపూర్ మిలిషియా సభ్యుడిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. 03 సుంకరి సుధాకర్ తండ్రి కన్నయ్య, వయస్సు 35 సంవత్సరాలు, కులం నాయక్ పోడు, జంగిల్ కమిటీ మరియు సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందినవాడని, ఇతనిది భీజాపూర్ జిల్లా ఆర్ / ఓ పూజారి కంకేర్ గ్రామం, ఉసూరు బ్లాక్‌కు చెందిన వాడని తెలిపారు. పైన తెలిపిన మద్ది అడమా అలియాస్ కమలేష్ 2012లో అప్పటి చర్ల –శబరి ఏరియా కమిటీ కార్యదర్శి శారద నేతృత్వంలో జన నాట్య మండలి సభ్యుడిగా పనిచేశాడని, తరువాత జన నాట్య మండలి మండపానికి కమాండర్‌గా పనిచేస్తున్నట్లు ఏఎస్పీ సంకీత్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వెంకటాపూర్ ఎస్ఐ తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తోట అనసూర్యమ్మకి నివాళులర్పించిన మండల అధ్యక్షులు



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలం వాడగూడెం గ్రామానికి చెందిన మంగపేట పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్ నానమ్మ అయినా తోట అనసూర్యమ్మ(102) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుక్ను బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ కుదుముల లక్ష్మినారాయణ వారి స్వగృహమైన వాడగూడెం గ్రామంలో తోట అనసూర్యమ్మ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా ఆ దేవుడిని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా సభ్యులు పచ్చ శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, పిఏసీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, డేగల ఆదినారాయణ, మండల నాయకులు యెండ్లపల్లి నర్సింహారావు, చిట్టవెల్లి సమ్మయ్య, కటికనేని సత్యనారాయణ, హరిబాబు, మాలికంఠ శంకర్, చల్లగురుగుల తిరుపతి, చదలవాడా సాంబాశివారావు, రాయసాయబ్, పేరయ్య, కర్రీ శ్రీను, ప్రవీణ్, హుస్సేన్, ఉడుగుల శ్రీనివాస్‌యాదవ్, తుక్కని శ్రీనివాస్, సందీప్, నాగేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఎస్సైని సన్మానించిన పాలంపేట సర్పంచ్




**వెంకటాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
మహాశివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె. తాజోద్దిన్‌ను పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ మంగళవారం శాలువాతో సన్మానించారు. శివరాత్రిని పురస్కరించుకొని నాలుగు రోజుల పాటు భక్తులకు ఇబ్బంది కలుగకుండా బందోబస్తు నిర్వహించారు. అలాగే జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ములుగు ఓఎస్డీ అశోక్ కుమార్, సిఐ ఎం. రంజిత్ కుమార్‌లకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము, నర్సాపూర్ సర్పంచ్ పాముకుంట్ల భద్రయ్య, చాతరాజు పల్లె సర్పంచ్ శ్రీధర్ రావు, ఉప సర్పంచ్ అస్లం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భర్తను పరామర్శించిన గండ్రకోట



**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ భర్త రూపు సింగ్ తో పాటు, ములుగు సీనియర్ పాత్రికేయులు సునిల్‌లు అనారోగ్యంతో బాద పడుతుండగా ములుగు ఎంపీపీ భర్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని భగవంతుడి దయ వల్ల త్వరగానే ఆరోగ్యం కుదుటు పడుతుందని ఆయన వారికి ధైర్యం చెప్పారు.

## ఘనంగా బ్యాంకు మేనేజర్ కూతురు వివాహం

**హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్**



**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో ములుగు ఆంధ్రా బ్యాంకు మేనేజర్ మల్కం గంగయ్య కూతురు అనంత – మహేష్ కళ్యాణ మహోత్సవం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. వివాహానికి ములుగు ఎంపీపీ భర్త, ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆశీర్వదించిన వారిలో సీనియర్ పాత్రికేయులు నల్లబెల్లి సాంబయ్య, సామాజిక సేవకుడు నక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# హానీ ట్రాప్‌లో చిక్కొద్దు

### -కొత్త నెంబర్ కాల్స్‌ను లిఫ్ట్ చేయకండి
### -జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
మీకు తెలియని కొత్త నెంబర్స్ నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయెద్దని, లిఫ్ట్‌చేసి హానీ ట్రాప్‌లో చొక్కొద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాలలో భాగంగా జిల్లాలో హానీ ట్రాప్‌కు సంబందించి నేరాలు భాగా జరుగుతున్నాయని, స్త్రీ,పురుషలు అనే తేడా లేకుండా ఈ హానీట్రాప్‌లో చిక్కుకుంటున్నారని తగు జాగ్రత్తలు పాటించి హానీట్రాప్‌లో పడకూడదని సూచించారు. మీకు తెలియని వ్యక్తులను సోషల్‌మీడియా అకౌంట్‌లో ఎట్టి పరిస్థితితుల్లో స్నేహితులుగా చేసుకోకూడదన్నారు. ఒక వేళా లిఫ్ట్ చేయాల్సి వచ్చినప్పుడు మీ ఫోన్ కెమెరాపై వెలును అడ్డుగా పెట్టాలని తెలిపారు. ఒకవేళ మీకు హానీట్రాప్ జరిగితే భయపడకుండా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో గాని, 1930,100నెంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు.



# నిరుపయోగంగా మార్కెట్ గిడ్డంగి

### ఐదేళ్లయినా లేని విదు్యత్ సౌకర్యం
### రూ.3 కోట్ల వ్యయంతో నిర్మాణం
### నిర్వహణలో రాజ్యమేలుతున్న నిర్లక్ష్యం



**గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**
రైతుల ఉత్పత్తులను నిల్వ చేసేందుకు భారీ వ్యయంతో నిర్మించిన మార్కెట్ గిడ్డంగి నిర్వహణలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి లక్షణంగా నిర్మించిన ఈ గిడ్డంగి ద్వారా ఆశించిన లక్ష్యం నెరవేరకుండా పోతున్నది. అటు మార్కెట్ కమిటీకి ఇటు రైతులకు ఏవిధంగానూ ఉపయోగపడకుండా నిరుపయోగంగా ఉంటున్న గిడ్డంగిని నిర్వహణలోపం వెంటాడుతోంది. గిడ్డంగి నిర్మాణ సమయంలో పాక్షికంగా మాత్రమే ప్రహరీగోడను నిర్మించి వదిలివేయగా మూడేళ్ల తర్వాత ఇప్పుడు గిడ్డంగి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టగా ఆ నిర్మాణంలో కూడా జాప్యం చోటు చేసుకుంటున్నది. ఇంకో విచిత్రమైన విశయం ఏమిటంటే ఈ గిడ్డంగి నిర్మించి ఏళ్లు గడుస్తున్నా శాశ్వతంగా విదు్యత్ సౌకర్యం ఏర్పాటు చేయడంలో పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తుండడంతో అందులో పూర్తి చేసి పెట్టిన ఎలక్ట్రిఫికేషన్ పనులు నిర్వాహకుల పనితీరును వెక్కిరిస్తున్నాయి. గిడ్డంగి నిరంతర పర్యవేక్షణ కొరకు అదే ప్రాంగణంలో నిర్మించిన సెక్యూరిటీగార్డు గది అప్పుడే శిథిలదశకు చేరుతున్నది. నిర్యక్షా్యనికి నిలువుటద్దంలా కనిపిస్తున్న ఈ గిడ్డంగికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నెక్కొండ వ్యవసాయమార్కెట్ పరిధిలో ఉన్న గూడూరు మండలంలో రైతుల ప్రయోజనాన్ని ధృష్టిలో పెట్టుకొని నాబార్డు వారి సహాయంతో వేర్‌హౌసింగ్ స్కీం కింద సుమారు రూ.3 కోట్లు వెచ్చించి పట్టణంలోని పాకాలవాగు ఒడ్డున ఐదేళ్ల క్రితం పెద్ద గిడ్డంగిని నిర్మించారు. ఐదువేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన ఈ గిడ్డంగి నిర్మాణ సమయం నుండి కూడా నిర్లక్షా్యనికి గురవుతున్నది. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలను కూడా అధికారులు పట్టించుకోని పరిస్థితుల్లో క్రమంగా గిడ్డంగి పగుళ్లకు గురవుతున్నది. గిడ్డంగిలో విదు్యత్ సౌకర్యం కొరకు వైరింగ్‌తో పాటు ఇతర ఏర్పాట్లు కూడా చేసినప్పటికీ ఇప్పటి వరకు విదు్యత్ కనెక్షన్ తీసుకోకపోవడం గమనార్హం. గిడ్డంగి నిర్మాణం పూర్తయిన రెండేళ్ల తర్వాత ఇందులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి బేళ్లను నిల్వ ఉంచారు. యేడాది క్రితం వాటిని ఖాళీ చేయగా మళ్లీ ఇప్పటి వరకు ఈ గిడ్డంగి గురించి పట్టించుకున్న పరిస్థితి లేదు. ఇటీవల సివిల్ సప్లయ్స్ శాఖ వారు ఈ గిడ్డంగిని అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ విద్యుత్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో దానిని విరమించుకున్నట్లు తెలిసింది. గిడ్డంగిని అద్దెకు ఇవ్వడం వల్ల మార్కెట్ కమిటికి ప్రతి నెల రూ.వేలల్లో ఆదాయం సమకూరే అవకాశం ఉంది. విద్యుత్ కనెక్షన్‌కు ఇబ్బంది లేకుండా గిడ్డంగి పక్క నుండే ప్రధాన రహదారిపై విదు్యత్ లైన్ కూడా అందుబాటులో ఉంది. అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం విశయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఆశ్చర్యకరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గిడ్డంగిలో పత్తిబేళ్లు నిల్వ ఉంచిన సమయంలో





సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగించినప్పటికీ ఆతర్వాత వారిని పక్కకు పెట్టడంతో ప్రాంగణంపై ధృష్టి పెట్టేవారు లేకుండాపోయారు. సిడబ్ల్యుసి ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రాతిపదికన సెకూ్యరిటీగార్డులను ఏర్పాటు చేసిన క్రమంలో ఈ పరిస్థితి ఏర్పడిందని తెలుస్తున్నది. మార్కెట్ కమిటీ నుండి గిడ్డంగికి కాపలాగా కనీసం ఒక వాచ్‌మన్ కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. గిడ్డంగి నిర్వహణలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యంపై మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు ధృష్టి సారించాలని, విద్యుత్ సరఫరా ఏర్పాటుచేసి గిడ్డంగిని ఉపయోగంలోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావును దీనిపై 'ప్రభాతవార్త' ప్రశ్నించగా గిడ్డంగికి విద్యుత్ కనెక్షన్ లేని విశయం వాస్తవమేనని, త్వరలో ఇందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. గిడ్డంగిని అద్దెకు కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తునట్లు తెలిపారు.

# సేవాలాల్ గుడి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి

**పాలకుర్తి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :**
ఈనెల 26న శంకుస్థాపన చేయనున్న సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ స్థలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించారు. శంకుస్థాపన ఏర్పాట్లను చూశారు. స్థలం చదును చేస్తుండగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, శంకుస్థాపన రోజున నిర్వహించనున్న భారీ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని పలుసూచనలు చేశారు. వివిధ కమిటీలు వేసుకోవాలని, ఆయాకమిటీలకు బాధ్యతలు అప్పగించాలన్నారు. మహారాష్ట్ర నుంచి బంజారా వేదపండితులు వస్తారన్నారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చే భక్తులకోసం చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎకరా స్థలంలో అద్భుతంగా నిర్మిస్తున్న సేవాలాల్ గుడి, ఫంక్షన్‌హాల్, లంబాడాల సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేలా ఉంటుందన్నారు. ఆ రోజు లంబాడాలు తమ సంస్కృతిని ప్రతిబింబిస్తు సంప్రాదాయ వస్త్రధారణలో రావాలని మంత్రి సూచించారు. పనులు వేగంగా పూర్తిచేయాలని తెలిపారు.

**కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్**
కార్యకర్తలే పార్టీకి పెట్టని కోటలని, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, దేశంలో ఇలాంటి పార్టీ లేదని మంత్రి దయాకర్‌రావు అన్నారు. 60లక్షల సైన్యం ఉన్న పార్టీ కూడా ఇదే అన్నారు. పార్టీ కార్యకర్తలకుఅండగా ఉంటూ వారికి ఉచిత బీమా చేసి వారు మృతిచెందితే వారి కుటుంబానికి ఆసరాగా ఉంటున్న పార్టీ కూడా ఇదే అన్నారు. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికిచెందిన పార్టీ క్రియాశీల కార్యకర్త చిన్నాల రమేష్ కొద్దినెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆయన భార్య మౌనికకు పార్టీ బీమా రూ.2లక్షల చెక్కును మంత్రి దయాకర్‌రావు తిరుమలగిరిలో అందచేశారు. ఈసందర్భంగా మౌనిక పార్టీకి, పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్, మంత్రి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంత్రి దయాకర్‌రావు తిరుమలగిరిలో గ్రామస్తులంతా దుర్గమ్మ పండుగ చేసుకుంటుండగా వారి గ్రామానికి వెళ్లి ప్రజలకు దుర్గమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. తల్లి దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని ఆకాంక్షించారు.


# రాష్ట్రస్థాయి పోటీలకు ఉప్పుగల్లు విద్యార్థి

**జఫర్‌గడ్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :**
మండలంలోని ఉప్పుగల్ జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి కస్తూరి ప్రవీణ్ రాష్ట్రస్థాయి అత్లెటిక్ పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు కిషన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఇటీవల జిల్లాస్థాయిలో 18సంవత్సరాలలోపు విద్యార్థుల విభాగంలో వందమీటర్ల పరుగు పందెంలో, లాంగ్‌జంప్‌లో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన ప్రవీణ్ రాష్ట్రస్థాయికి ఎంపిక య్యాడని తెలిపారు. ఈనెల 25, 26వ తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో వెంకటాపతి,వెంకటేశ్వర్లు,వెంకటేశ్వరరెడ్డి,మనోహరస్వామి పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్, అట్రాసీటీ, ఎంఎస్‌పి నాయకులు

### అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టాలని వినతి
### వీలైనంత త్వరలో భవనాలు నిర్మాణం చేపడతాం
### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యను ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నాయకులు బుధవారం కలిసి అంబేద్కర్ భవన నిర్మాణం కాలాయాపన చేయడంతో ఆక్రమణదారులు స్థలాన్ని ఆక్రమించుకోవడానికి చూస్తున్నారని, అంబేద్కర్ భవనం నిర్మాణం త్వరగా చేపట్టాలని తెలిపారు. మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రవి మాదిగల ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మాణం వీలైనంత త్వరగా చేపడతామని, స్థలాన్ని ఎవరైనా కబ్జా చేయాలని చేస్తే ఊరుకునేది లేదని, స్థలం చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం చేపడతామని తెలిపారు. జిల్లాలో అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) కు ఫైనాన్సియల్ అప్రోవల్ ఇబ్బందులు అవుతున్నందున 15 రోజులల్లో ఉన్నతాధికారు లతో మాటా్లడి జిల్లాలో అన్ని భవనాలు గోవిందరావుపేట తో సహా అంబేద్కర్ భవన్‌లు నిర్మాణం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, జిల్లా నాయకులు నద్దునూరి రమేష్ మాదిగలు పాల్గొన్నారు.

# అక్రమ రియల్ దందాపై జడ్పీ ఛైర్మన్ కన్నెర్ర

### అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన జడ్పీ ఛైర్మన్
### మంగపేట రెవెన్యూ సమస్య లపై చర్చ
### అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి
### ములుగు జిల్లా పరిషత్ ఛైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని సమీప ప్రాంతాల్లో అక్రమ రియల్ దందాను అరికట్టాలని ములుగు జడ్పీ ఛైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్‌ను బుధవారం కలిసి అక్రమ లే అవుట్‌లపై, మంగపేట రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ములుగు జిల్లా కేంద్రంలో వ్యవసాయ భూములను నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో డిటిపిసి లే అవుట్ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లను తొలగించి వాటికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను కట్టబెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులైనా సరే నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోక తప్పదని జడ్పీ ఛైర్మన్ అడిషనల్ కలెక్టర్‌తో స్పష్టం చేశారు. మంగపేట మండలంలోని భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట బిఆర్ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మంగపేట వైస్ ఛైర్మన్ కాడబోయిన నరేందర్, నాయకులు రాజు యాదవ్, ఉడుగుల శ్రీనివాస్, చిట్టమల్ల సమ్మయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఎంజిపి గురుకులాల రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య బట్టు



**కమలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**
ప్రస్తుత విధ్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విధ్యార్థులు ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఎంజిపి గురుకులాల రాష్ట్ర కార్యదర్శి డా.మల్లయ్య బట్టు విధ్యార్థులకు మార్గదర్శకం సూచించారు. ఈ సంధర్బంగా మండలంలోని జ్యోతిబాఫూలె బాలుర గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శి డా.మల్లయ్య గట్టుతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్‌సివో రామ్‌రెడ్డి పాఠశాలను మంగళవారం సంధర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ విధ్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి 5జి ఫార్ములాను ఉపదేశించారు. రానున్న పదోతరగతి వార్షిక పరీక్షల్లో పది జిపిఎ విధ్యార్థులు అందరూ సాదించాలని సూచాంచారు. ఈ కార్యక్రమంలో ఎంజిపి బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలతోనే భూమి కొన్నాను కబ్జాచేయడం అవాస్తవం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**
మండల కేంద్రంలోని గోపాల్ పూర్ గ్రామంలో ఇంటి స్థలం విషయంలో పోలీస్ స్టేషన్‌లో తాళ్ల లక్ష్మి భర్త రాజమౌళి సోనబోయిన తిరుపతి తండ్రి సమ్మయ్య అనే నాపై ఇచ్చిన పిర్యాదులో ఎలాంటి వాస్తవం లేదని కావాలనే నన్ను బదనాం చేసారని అన్నారు. గోపాల్ పూర్ గ్రామంలోని 503బై బి లో ఉన్న300 గజాల స్థలాన్ని రాజమౌళి దగ్గర రెండేల్ల క్రితమే కొన్నాని మిగతా 150 గజాల స్థలాన్ని పెంచికల పేటలో ఉంటున్న వారి చిన్న బిడ్డ సుమలత భర్త హారీష్ దగ్గర గత నెల క్రితం ఐదు లక్షల రూపాయలు చెల్లించి పెద్దమనుష్యుల సమక్షంలో కొనుగోలు చేశానని తెలిపారు. తాళ్ల లక్ష్మికి ఈ స్థలానికి ఎలాంటి సంభందం లేదని ప్రతిదీ ధస్తావేజు రూపంలో లీగల్ ఉన్నాయని కావాలని నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు.



# ఎసిడి చార్జీలు పెంచడం ధోపిడి పాలనలో భాగమే

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల కిరణ్

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**
తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎసిడి చార్జీలు పెంచడం ధోపిడి పాలనలో భాగమేనని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల కిరణ్ అన్నారు. బుధవారం హన్మకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర విధ్యుత్ నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం విధించని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంరిందని అన్నారు. కరెంటు బిల్లులను నెలవారి సమానంగా కొట్టక పోవడంతో బిల్లుఉ ఎక్కువ వస్తున్నాయని దీనికి తోడు ఎసడి పేరుతె అదిక చార్జీలు వసూలు చేయడం తెలంగాణ ప్రజానీకాన్ని దోచుకోవడంమే అని అన్నారు. నెలలో రెండు రోజులు ఆలస్యం అయితే ఏజెంట్లలాగ ఇండ్ల చుట్టూ తిరిగి కరెంటు కట్ చేసి భలవంతంగా నైనా వసూల్ చేసే అధికారులకు కాళేశ్వరం కరెంటు బిల్లు కనబడడం లేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ఐసిడిఎస్ ఆర్‌ఎపి డిఆర్‌పి ఎపి డిఆర్‌పి నిధులను ధుర్వినియోగం చేస్తున్నారన్నది వాస్తవం కాదా అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ రంగంలో 24గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పే కెసిఆర్ రైతులకు ఉచిత కరెంటు ఇవ్వక పోగా మీటరు మీద అదనపు చార్జీలు వసూలు చేస్తూ భారం మోపుతుందని అన్నారు. సంవత్సరం గడవక మందే ఎసిడి చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపిందని అక్రమంగా వసూలు చేస్తున్న చార్జీలను వెంటనే రద్దు చేయాలని హెచ్చరించారు. కెసిఆర్ నియంత పోకడతో వ్యవరించడంతోనే రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని ఇలాంటి ముఖ్య మంత్రిని వెంటనే గద్దె దంచాలని కోరారు.

# 17వ డివిజన్‌లో ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమం



**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**
భారతీయ జనతా పార్టీ చేపట్టిన ప్రజా గోస బిజెపి భరోస శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ నగరంలోని 17వ డివిజన్‌లో నిర్వహించారు. 182, 188, 189 పోలింగ్ బూతులలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూపిస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో బొంద పెట్టడం కాయమని కల్ల బొల్లి మాటలు చెప్పే వారికి గుణపాటం చెప్పాలని అన్నారు. రాష్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలంగాణ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమంతో బిఆర్ఎస్ అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. నియోజక వర్గ స్థాయిలో అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు అనుచరులు నాయకుల అక్రమాలను ప్రజలకు తెలపాలని ఇంచార్జీలకు, బూతు అధ్యక్షులకు పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు దామెర సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఇదిగాని నవీన్ కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జి, భూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు ముసుగులో వసూల్ల దందా




**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**
మండల కేంద్రంలోని కొత్తకొండ గ్రమంలో లేబర్ కార్డుల ముసుగులో వసూల్ల దందా జోరుగా సాగుతుందని గ్రామంలో జోరుగా ప్రచారం సాగుతుంది. కేంద్ర ప్రభుత్వం న్యాక్ సంస్థ ద్వారా 15రోజుల పాటు శిక్షన ఇచ్చి వృత్తి నైపుణ్య కార్మికులను పెంచుకోవడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్రమాలు అవక తవకలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. 15రోజుల కాలపరిమితిలో స్టైఫండ్ ఇచ్చి భోజన సైకర్యం ఏర్పాటు చేసి లేబర్లకు మెలుకువలు నేర్పిస్తారు. ఇదే అదునుగా ఈ సంస్థలో విధులు నిర్వహించే కొందరు ఉద్యోగులు కుమ్ముక్కై ఏజెంట్ల పేరుతో చేతి వాటానికి అలవాటు పడుతున్నారని కొందరు బాధితులు అరోపిస్తున్నారు. గ్రామంలో మీసేవ లేదని నమ్మించి లేబర్ కార్డులు మా దగ్గర నుండే వస్తాయని లబ్దిదారులకు నేరుగా లేబర్ కార్డులు రావని 500వందల వరకు వసూళ్లు చేస్తున్నట్లుగా భాదితులు చెబుతున్నారు. అక్రమ దారిలో వసూల్లు చేస్తున్న దలారిల నుండి లేబర్ కార్మికులను కాపాడాలని మోసగాల్లతో చేతులు కలిపిన సిబ్బందిపై విచారన జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వల్బాపూర్ గ్రామ సిపిఐ కన్వీనర్‌గా అంబాల పట్నం స్వామి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**
మండలంలోని వల్బాపూర్ గ్రామ సిపిఐ కన్వీనర్‌గా అంబాల పట్నం స్వామిని నియమిస్తూ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారత కమ్యూనిష్టు పార్టీ సమావేశం ఆయన ఆద్దర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మన్ పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిష్టు పార్టీ అధికారంలోకి వస్తే ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా నిర్మించి ఇస్తామని ఇది పార్టీ ఎజెండాలో ఉందని అన్నారు. ఉచిత విధ్య వైద్యం అందిస్తామని ఇప్పటి వరకు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా గ్రామ నూతన కమిటీలో గ్రామ కార్యదర్శిగా దగ్గు రవిందర్ రావు, కార్యవర్గ సభ్యులుగా పోలు శ్రీమతితో పాటు మరో 16మందితో కమిటి నియమించడం జరిగిందని తెలిపారు.





# అంగన్వాడి పిల్లలకు అమెరికా సెటిలర్స్ జ్ఞాపికలు



**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన అమెరికా సెటిలర్స్ లింగంపల్లి తానాజి-బువనేశ్వరి దంపతులు వారి నానమ్మ లింగపల్లి రాధాబాయి జ్ఞాపకార్ధం తన సొంత గ్రామమైన నర్సక్కపల్లి గ్రామంలోని 4 అంగన్వాడి సెంటర్లలోని చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేసి తినడానికి బౌల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# కాకతీయ కెనాల్ ద్వారా చెరువులకు నీరు



**నడికూడ, ప్రభాతవార్త:**
కాకతీయ కెనాల్ ద్వారా వస్తున్న నీటితో చెరువులు నిండి వేసవిలో కూడా చెరువులు జలకళ సంతరించుకుంటున్నాయని ఈ ఘనత సీఎం కేసీఆర్‌దని నడికూడ సర్పంచ్ ఊర రవిందర్‌రావు అన్నారు. రైతాంగానికి ఇబ్బందులు కలగకుండా సీఎం కేసీఆర్ ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ రైతులకు సాగు నీరు అందిస్తూ వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నారని అన్నారు. దీంతో పంటలు వృద్ధి చెంది రైతులు అధిక లాభాలు గడిస్తారని అన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి సహకారంతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో చెరువులకు నీరందుతుందని అన్నారు. కాకతీయ కెనాల్ ద్వారా వస్తున్న నీటితో నడికూడ వెంకటాయ చెరువు నిండిపోవడంతో మత్తడి ద్వారా పోస్తున్న నీటిని సర్పంచ్ రవిందర్ రావు పరిశీలించారు. ఈ సందర్బంగా రైతులు హర ్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దీని వలన వేసవిలో కూడా తాగునీటికి ఇబ్బందులు ఉండవని అన్నారు.

# లింగంపల్లి కిషన్ రావు దురాగతాలను అడ్డుకోవాలి

ఆరెకుల సంఘం మండల అధ్యక్షుడు కుడితాడి రాజు

**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**
ఆరెకులం పేరుతో కులస్తును మోసం చేస్తున్న లింగంపల్లి కిషన్ రావు దురాగతాలను అడ్డుకోవాలని ఆరెకుల సంఘం మండల అధ్యక్షుడు కుడితాడి రాజు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఈ కమిటీని కొందరు వ్యక్తులు కమిటీల పేరుతో కొందరు రాజకీయ నాయకుల వద్ద తాకట్టు పెట్టి కులం ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్నారని వారి పబ్బం గడుపుకోడానికి కులంను అడ్డు పెట్టుకుంటున్నారని అన్నారు. లింగంపల్లి కిషన్ రావు గతంలో ఆరె కులం అభివృద్ధికి నయాపైస పని చేయలేదని స్టీరింగ్ కమిటి అధ్యక్షుడిగా ఉండి ఒక్కరోజు సమావేశం ఏర్పాటు చేయలేదని కుల సంఘం మీటింగ్ పెట్టకుండా అభివృద్ధి ఎలా చేస్తాడో ఆయనకే తెలియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు హింగే బాస్కర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఆరె సంఘం మండల ప్రదాన కార్యదర్శి హింగే రవిందర్, డెంగు రమేశ్, సకినే చంద్రుడు, సుకినే రవి, రమేశ్, లడే శంకర్, ఎంకమూరి చందర్ రావు, హింగే సామాజి, ఇరువాల శ్యాం రావు, ఇరువాల చత్రపతి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్దిచెప్పాలి

## - సినీనటి, బీజేపీ రాష్ట్రనాయకురాలు జీవితరాజశేఖర్



బచ్చన్నపేట, ఫిబ్రవరి22 ప్రభాతవార్త : అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్దిచెప్పాలని సినీనటి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు జీవితరాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో బీజేపీ గ్రామ అధ్యక్షుడు శీలంకోటి రాజు అధ్యక్షతన జరిగిన రైతుబరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీవిత రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలన్నింటిని అడ్డుకుంటుందని ఇప్పటికైనా ఆయుష్మాన్ భారత్ కార్డు నరపతి కుటుంబానికి ఐదులక్షల కార్డు పంపిణీ చేసి కుటుంబాలకు అందచేయాలని డిమాండ్‌చేస్తూ ప్రజలకు సూచించారు. అలాగే దళిత రైతులకు మూడుఎకరాల భూమిని ఇస్తా అని మోసం చేసి డబుల్ బెడ్‌రూంల ఆశ చూపించి నిరుద్యోగులకు, ఉద్యోగుల ఆశ చూపించి ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి బుద్దిచెప్పాలని, రైతులకు ఉచిత ఎరువులు, 24గంటల నిరంతర కరెంట్ ఫ్రీగా ఇస్తానని మోసపూరిత మాటలునమ్మించి రైతుల ప్రాణాలను బలితీసుకున్న ఘతన కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వచ్చే ఎనినికల్లో కమలం పువ్వుకు ఓటువేసి కేంద్రంలో, రాష్ట్రంలో నరేంద్రమోడీ పాలన కోరుకుంటు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, భాగ్యనగర్ ప్రభారి కెవిఎల్ఎన్.రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, శక్తికేంద్ర ఇన్‌చార్జి శీలంకోటి రాజు, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజెవైఎం అధికార జిల్లా ప్రతినిధి నవీన్, దబ్బగుంటపల్లి సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడినడ, బీజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, బూత్ అధ్యక్షులు నవీన్, చందు, స్వామి, నాగరాజు, నవాబ్, నాయకులు పాల్గొన్నారు.

# యువజన సంఘం రాష్ట్రమహాసభను విజయవంతం చేయండి



జనగామ, ఫిబ్రవరి22 ప్రభాతవార్త : రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ ప్రచార కరపత్రాలను సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ మార్చి 4వ తేదీన ఉదయం 9గంటలకు హైదరాబాద్ కింగ్ కోఠిలోగల తెలంగాణ సారస్వత పరిషత్‌లో మహాసభ జరుగుతుందని తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా ఎంపీ ఆర్.క్రిష్ణయ్య, మాజీ ఎంపీ మందా జగన్నాథం, అంబేద్కర్ యువజనసంఘం ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ రాజు, మాజీ మోత్కుపల్లి నర్సింహులు, ప్రజాయుద్దనౌక గద్దర్, రాజరతన్ అంబేద్కర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రవికుమార్, సుద్దాల కుమారస్వామి, తూడి ఆనంద్, మాచర్ల ఆశీశ్, బొల్లపల్లి శ్రీనివాస్, కత్తుల శివశంకర్‌యాదవ్, తోట సునీల్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నాగపురి కిరణ్ భరోసా



బచ్చన్నపేట, ఫిబ్రవరి22 ప్రభాతవార్త : నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు అండదండగా ఉంటానని ఆదుకుంటానని బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ భరోసా ఇస్తానన్నారు. మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామానికిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండకింది నరసింహులుకు ప్రమాదవశాత్తు బావివద్ద కరెంటుషాక్ గురై ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న నాగపురి కిరణ్‌కుమార్ మృతుడి కుటుంబానికి వారి గృహంలో పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భవిషయత్‌లో వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలగోని పరుశరాములు, గ్రామశాఖ అధ్యక్షులు మహేష్, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్, బాలగోని కనకయ్య, దయ్యాల అంజయ్య, మహిపాల్‌రెడ్డి, బైరి శేఖర్, ఎద్దుభాస్కర్, నరసింహులు, బుర్ర సిద్దులు, శ్రీనివాస్, శ్రీకాంత్, కరుణాకర్, యాదగిరి, అంజయ్య, ఉదయ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

# నీటిని వృధాచేయకుండా కాపాడుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి22ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామ సర్పంచ్, స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్ల ఉమాసుధీర్‌రెడ్డిలు 45రోజులు అమెరికా పర్యటన ముగించుకుని గ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం తాటికొండ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు చల్ల దంపతులు ఇద్దరికి పూలబోకే అందచేసి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. రానున్నది వేసవికాలమని తాగునీటిని, సాగునీటిని వృధాచేయకుండా కాపాడుకోవాలని చల్లదంపతులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకవచ్చి వాటి పరిష్కారానికి కృషిచేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు ఉమ్మగోని రమ, మారపాక పద్మ, పండుగ లక్ష్మీ, మారపాక రేణుక, చల్లా నరసింహారెడ్డి, దామెర ఉపేంద్ర, బర్మా నరసింహారెడ్డి, ఎడమ లావణ్య, కోఆప్షన్ సభ్యులు బేతి మంజుల, ఐలోని మల్లేశం, కుంబోజు మల్లేశం, పంచాయతీ కార్యదర్శి జల్లెల శేఖర్, గ్రామ కారోబార్ ఎండి.సలీమ్, బిల్‌కలెక్టర్ పోకల నరేష్ పాల్గొన్నారు.

# అరబిందోడిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్‌వీ నూతన కమిటీ ఎన్నిక



జనగామ టౌన్, ఫిబ్రవరి22ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని అరబిందో డిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్‌వీ సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి మబ్బు ఉదయ్ అధ్యక్షతన బీఆర్ఎస్‌వీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్‌రెడ్డి హాజరై కళాశాల నూతన కమిటికి దిశ నిర్దేశం చేసి కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలియచేశారు. కళాశల నూతన అధ్యక్షులుగా కె.సింధు, ఉపాధ్యక్షులుగా ఎస్.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అనూష, సంయుక్త కార్యదర్శిగా ఎల్.వైష్ణవి, కార్యదర్శులుగా నవీన్, ఫనిరాజ్, శృతి, అంజలి, అఖిల, శ్రీవాణి, రవళిలకు కమిటీ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు నల్ల కిరణ్, విజయ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# దేవానాయక్ మృతి బాధాకరం..

## - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, ఫిబ్రవరి22ప్రభాతవార్త :



మల్లంపల్లి మాజీ సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు దేవానాయక్ మృతిచెందడం బాధాకరమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని బికె నాయక్ పెద్దతండాలో దేవానాయక్ మృతిచెందడంతో ఆయన భౌతికకాయాన్ని మంత్రి దయాకర్‌రావు సందర్శించి పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. దేవానాయక్ మరణవార్త తెలుసుకున్న మంత్రి నేరుగా హైదరాబాద్‌నుంచి మల్లంపల్లికి చేరుకున్నారు. దేవా హఠాన్మరణంపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కంటతడిపెట్టారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# సోషల్ ఆడిట్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

## -వీడియోకాన్ఫరెన్స్‌లో ప్రత్యేక కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో సోషల్ ఆడిట్‌ను పారదర్శకంగా నిర్వహించాలని, అలాగే శ్రీనిధి, సెర్ప్‌బ్యాంక్ లింకేజీ లక్ష్యాలను పూర్తి చేయాలని గ్రామీణ అభివృద్ధిశాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి గ్రామీణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అన్నిజిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో సోషల్ ఆడిట్‌ను పారదర్శకంగా నిర్వహించి పెండింగ్‌లు లేకుండా చూడాలని అన్నారు. ఏదైనా పెండింగ్ అంశాలు ఉంటే సంబంధిత సిబ్బందిపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. శ్రీనిధి, సెర్ప్ బ్యాంకు లింకేజీలను ఈ ఆర్థికసంవత్సరంలో లక్ష్యాలుపూర్తి చేయాలని నాన్‌పేమెంట్ కేసులు ఉంటే లేకుండా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలు, గ్రామీణ అభివృద్ధి సంస్థ, సెర్ప్ సిబ్బంది మొండి బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ వహించి రుణాలను వసూలు చేసి లక్ష్యాలు చేరుకోవాలని అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోషల్ ఆడిట్‌లో పెండింగ్ గుర్తించి వెంటనే చర్యలు తీసుకుంటామని, శ్రీనిధి, సెర్ప్, గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మంజూరు చేసిన లింకేజీ రుణాలను ఎంపీ ఏ లేకుండా వసూలు చేసి లక్ష్యాలు పూర్తి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని ఆయన ప్రత్యేక కార్యదర్శికి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఏపీడీ నూరుద్దీన్, శ్రీనిధి ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.




# బండి సంజయ్ బహిరంగ సభకు తరలి రావాలి



కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో తలపెట్టిన బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ రానున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి తెలిపారు. 24వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు కాటారం పెట్రోల్ బంక్ నుండి పాదయాత్రగా వెళ్లి మద్దులపల్లి ఎల్‌జి గార్డెన్‌లో జరిగేటువంటి బూత్ కమిటీ కార్యకర్తల బహిరంగ సభకు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గ బిజేపి ప్రజా చైతన్య యాత్ర కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలతో మమేకం అయి 200కిలో మీటర్లు పూర్తి చేసుకున్న చంద్రుపట్ల సునీల్ రెడ్డి యాత్రలో బాగంగా నియోజకవర్గ బూత్ కమిటీల, ముఖ్య కార్యకర్తల బహిరంగ సభకు విచ్చేయుచున్న బిజేపి తెలంగాణ రాష్ట్ర రథసారథి బండి సంజయ్, బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి బహిరంగ సభకు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజల్లో బిజేపి పార్టీని పటిష్టించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని సునీల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, యాత్ర ప్రముఖ్ వెన్నంపల్లి పాపయ్య, మంథని ప్రభారీ కాటంగురి అనిల్ రెడ్డి, కాటారం మండల ఇంచార్జ్ బండం వసతంరెడ్డి, సహ ప్రముఖ్ మల్కా మోహన్ రావు, కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డిచ దుర్గం తిరుపతి, సిలువేరి సంపత్, సిరిపురం శ్రీమాన్, కోయాల్కర్ నిరంజన్, ఉడముల విజయా రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గీస సంపత్, ఆకుల శ్రీధర్, గంట అంకయ్య, సకినాల శ్రీహరి, బండం మల్లారెడ్డి, గోనె రాజిరెడ్డి, హన్మయ్య, పూసాల రాజేంద్ర ప్రసాద్, పాగే రంజిత్ కుమార్, బొల్లం కిషన్, రాజేందర్, మహేష్, బుడే శేఖర్, పూర్ణచందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం

పర్వతగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని జమలాపురంకు చెందిన గోదారి బుజ్జమ్మ బిక్షపతిల కూతురు కళ్యాని వివాహాఆనికి సర్పంచ్ పిడుగు రేణుక సాయిలు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయంతో పాటు పెళ్లి బట్టలు అందించారు. వీరితో పాటు బాల్య మల్లేషం ఆర్థిక సహాయం అందించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ పంపిణీ

కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వమించడం జరుగుతుందని పశై వైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ తెలిపారు. కాటారం గ్రామ పంచాయతీలో 1250గొర్రెలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం ఈనెల 28వరకు అన్ని గ్రామాల్లో నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రంగారావు, యాదవ సంఘం కాటారం మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ, సహాయక సిబ్బంది టి.రాజశేఖర్, గోపాల మిత్ర శ్రీనివాస్, రైతులు పాల్గొన్నట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిఎన్ఆర్

మల్హార్‌రావు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలో జరిగిన పలు వివామ కార్యక్రమాలకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి పెనుగొండ సారక్క పోచయ్య కుమార్తె మమత-త్రినేష్‌ల వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఎడ్లపల్లి గ్రామంలోని ఇండ్ల భాగ్యలక్ష్మి నాగేష్‌ల కుమార్తె రాధిక-రాకేష్‌ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వారివెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

మల్హార్‌రావు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు హాజరై నూతన వధూవరులు హర్షిత-ప్రవీనన గౌడ్, రమ్య-జనార్ధన్ గౌడ్‌లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వారివెంట రైతు సమన్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మాజీ మండల అధ్యక్షుడు ఎండి తాజోద్దీన్, చిన్నతూండ్ల సర్పంచ్ మమత-నర్సయ్య, ప్యాక్స్ డైరెక్టర్ సుంకు రాము, చిన్నతూండ్ల గ్రామ అధ్యక్షుడు పులిగంటి రాములు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బూడిద సదానందం, హర్షిత నాయకులు నారుమళ్ల నవీన్, బండ రాజు, దిలీప్ రావు, హర్షిత మిరియాల ప్రద్యుమ్న రావు, సతీష్, హర్‌సత చంద్రమౌళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

పర్వతగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్‌లు, విద్య కమిటీ చైర్మన్లు, సెక్రటరీలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడు తూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మన ఊరు మనబడికి సంబందించిన పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించా లన్నారు. మండల స్పెసల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఈజీఎఎస్ ఏపీవో సుశీల్‌కుమార్, ఏఈ కృష్ణాకర్, మన ఊరు మనబడికి చెందిన 17 గ్రామాల సర్పంచ్‌లు, విద్యా కమిటీ చైర్మన్లు, హెడ్మాస్టర్లు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామారాజు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:




అవినీతి, అరాచక కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు బీజేపీ పోరాటం ఆగదని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని తిర్లాపురం గ్రామంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ సీఎం కేసీఆర్ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. దేశంలో బీజేపీ 2వసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అవినీతి రహితపాలనను అందిస్తున్నారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఖచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పే తప్పుడు మాటలను అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సరైన సమయంలో కేసీఆర్‌కు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. తొలుత బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాల గురించి ప్రజలకు స్ట్రీట్ మీటింగ్‌ల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, మునిగెల సుజాత, కొండి ప్రభాకర్, పల్లపు సురేష్‌బాబు, బిక్షపతి, మీసాల దుర్గారావు, సాంబశివరావు, కొండయ్య, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ రేగా పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం సమితి సింగారం గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పినపాక నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా

మల్హార్‌రావు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి బుధవారం పరామర్శించి ఓదార్చారు. గ్రామానికి చెందిన బానాల రమేష్, బండి శివ, మెరుగు గట్టయ్యలు ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈపరామర్శలో వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అశీర్వదిస్తే...అధికారంలోకి కాంగ్రెస్

-టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

-భారీ జన సందోహం మధ్య కాంగ్రెస్ సాగిన రేవంత్‌రెడ్డి జోడోయాత్ర

-కాంగ్రెస్ పూర్వ వైభవం కోసం మహిళా శక్తి అవసరం

-రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

-మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్సే

-రూ 2లక్షల రుణమాఫీ తథ్యం

-పలకరిస్తూ..సమస్యలు వింటూ...సాగిన జోడోయాత్ర



**చిట్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రాంత ప్రజలు మనోభావాలకు భంగం కలగకుండా ఎన్నో రాజకీయ ఒత్తిడిలను అధిగమించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ అని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళలు ఆశీర్వదిస్తే... అధికారంలోకి కాంగ్రెస్ వస్తుందని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చేపట్టిన హద్ సే హద్ జోడో పాదయాత్ర బుదవారం ప్రశాంతంగా ముగిసింది. మహిళలు కోలాటాలతో, కళాకారులు డప్పు సప్పులతో ఉర్రుతలూగించారు. భారీ సంఖ్యలో జనం హాజరై రేవంత్‌రెడ్డితో పాదం కలిపారు. మంగళవారం రాత్రి మండల కేంద్రంలో బస చేసిన రేవంత్ రెడ్డి రేగొండ మండలం శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానానికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం చల్లగరిగా గ్రామంలో నుండి జూకల్ తిరుమలాపురం మీదుగా మండల కేంద్రానికి జోడో యాత్ర చేరింది. రేవంత్‌రెడ్డి కోసం ఏర్పాటు చేసిన బస స్థలంలోనే మహిళలతో ములుగు ఎమ్మెల్యే సీతక్క అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల జనాభాలో రెండు కోట్ల మంది మహిళలు ఉన్నారని వారు అంత వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. మహిళా శక్తి చాలా గొప్పదని, సమ్మక్క సారలమ్మ దివెనలతో రాణి రుద్రమదేవి స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది ఆరోపించారు. మహిళలకు 33 రిజర్వేషన్లను కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాల ద్వారా పావలా వడ్డీకి రుణాలు చెల్లించి మహిళా సాధికారత సాధించిందని పేర్కొన్నారు. గ్యాస్ వంట నూనె ధరలతో పాటు నిత్యవసర వస్తువు ధరలను పెంచి సామాన్య కుటుంబాలపై పెనుబారం మెపాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ 2లక్షల రుణమాఫీ చేస్తామని ఆరోగ్య శ్రీ కార్డు పరిమితిని రే 5లక్షల వరకు పెంచి వైద్యం ఖర్చులు అందిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్లను రూ 4 వందలకు పంపిణీ చేస్తామని చెప్పారు. రూ 5లక్షల వ్యయంతో డబుల్ బెడ్ రూములను నిర్మిస్తామన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో మహిళలంతా నడుం బిగించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. భోజనం అనంతరం చిట్యాల నుండి ఎలేటి రామయ్యపల్లి మీదుగా నవాబుపేట వరకు సాగింది. సమావేశంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, గణపురం జెడ్పిటిసి గండ్ర పద్మ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, జిల్లా మండల నాయకులు దబ్బేట రమేష్, ముకిరాల మధు వంశీకృష్ణ, గూట్ల తిరుపతి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, గడ్డం కొమురయ్య, మాజీ జెడ్పిటిసి ఒరం సమ్మయ్య బుర్ర లక్ష్మణ్ దొబ్బెట అనిల్ నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ కమిటీ ద్వారా టీవీ వితరణ

**చండ్రుగొండ, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:**



మండలంలోని ఎంపీపీఎస్ ఆర్లపాడు (శ్రీరాంపురం) పాఠశాలకు బుధవారం టీవీని వితరణ చేశారు. దాతలు సుమారు రూ.15 వేలు విలువ చేసే టీవీని బహుకరించారు. ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... డిజిటల్ రంగంలో దీక్ష యాప్‌లో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, సులభతరంగా లెసన్స్ అర్థం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. నోడల్ ఆఫీసర్ కాంప్లెక్స్ హెచ్ఎం సంజీవరావు, హెచ్ఎం లోకేష్, ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణయ్య, సుబ్బయ్య, సత్తి నాగేశ్వరరావు, పాపారావు, రమేష్, చందులాల్, రామకృష్ణ, సీఆర్‌పీ శ్రీను, దేవీ, దాతలు కృష్ణారావు, వెంకటేశ్వర్లు, ముక్తేశ్వరరావు, నాగ రాజు, రాజు, సుబ్బారావు, కిస్మత్, శంకర్, వెంకటరామయ్య, రాజశేఖర్, మధు సూధన్‌రావు, రాజా, కృష్ణయ్య, బాబురావు పాల్గొన్నారు.

## 25న మండల సర్వసభ్య సమావేశం

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:**

ఈ నెల 25వ తేదీన లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు అందరూ మద్యాహ్నాం 2 గంటలకు జరిగే సమావేశానికి హాజరుకావాలని, ఎవరూ గైర్హాజరుకావొద్దని చెప్పారు.

## విద్యుత్ చార్జీల సమస్యపై విచారణకు హాజరైన అధికారికి వినతిపత్రం

**ములకలపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి నిర్వహించిన విద్యుత్ చార్జీల సమస్యపై జరిగిన విచారణ కార్యక్రమంలో ములకలపల్లి జడ్పీటీసీ, టీపీసీసీ సభ్యురాలు సున్నం నాగమణి సంబంధిత టీఎస్ ఈఆర్సీ చైర్మన్ తన్నీరు రంగారావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ డివిజన్ కార్యాలయం పాల్వంచ నుంచి అశ్వారావుపేటకు మార్చాలని, ములకలపల్లి మండలంలో తిమ్మంపేట, పొగళ్లపల్లి, తాళ్లపాయ, పాతగుండాలపాడు, చౌటుగూడెం పంచాయతీల్లో లోవోల్టేజీ కారణంగా విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని, మండల కేంద్రంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఐదు పంచాయతీలకు 40 కిలోమీటర్లదూరంలో ఉందని, దీనివల్ల కరెంటు అంతరాయం ఏర్పడి కూడా మోటార్లు కాలిపోతున్నాయని, 11కేవీ సబ్‌స్టేషన్ మంగళిగుట్టలో స్థలం కేటాయించడంతో అక్కడ నిర్మించాలని ఆ వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు తాండ్ర శ్రీనివాసరావు, మంతపురి సత్యనారాయణ, కారం రాము, ఉపసర్పంచ్ పాతగుండాలపాడు, శివరామరాజు, వీరాస్వామి, కీసర సమ్మయ్య, తాటి రాజు, కోండ్రు నాగేష్, తాటి వెంకటేశ్వర్లు, బారిస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



భూపాలపల్లి నియోజక వర్గంలో తెలంగాణ మంత్రులు గురువారం పర్యటిస్తున్నందున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో నాయకులు బడితెల సమ్మయ్య, రత్నం సమ్మిరెడ్డి, గౌరిపతిశర్మ, సజ్జనపు స్వామి, సదానందం, బత్తిని సుదర్శన్, కోడేపాక శంకర్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. 23న భూపాలపల్లి నియోజక వర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ హాజరు అవుతున్నందున అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా వరల్డ్ థికింగ్ డే

**భూపాలపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**




భూపాలపల్లి సింగరేణి ఆద్వర్యంలో బుధవారం వరల్డ్ థికింగ్ డే కార్యక్రమంను నిర్వహించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో పట్టణంలోని సుభాస్‌కాలనీలో గల స్కౌట్ డెన్‌లో వరల్డ్ థికింగ్ డే కార్యక్రమంను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్కౌట్ పతాకంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 22న స్కౌట్ పితామహుడు రాబర్ట్ బెడెన్ పౌల్ జన్మదినంను పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ థింకింగ్ డేను నిర్వహించటం జరుగుతుందని జీఎం శ్రీనివాసరావు వెల్లడించారు. స్కౌట్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌లను అందజేయగా ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాం ప్రసాద్, టీ రాజమౌళి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎంపిపి జినుగు అనిమిరెడ్డి

**రాయపర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిపి జినుగు అనిమరెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మన ఊరు మనబడి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్‌కుమార్‌నాయకుడు, ఎంపిడివో జీ.కిషన్, ఏంఇవో నోముల రంగయ్య, ఎంపీవో తుల రామ్మోహన్, మండల నోడల్ అధికారి గారే కృష్ణమూర్తి, ఏఈ మురళీకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు హెల్త్‌క్యాంపు

### -కార్మికులు పనితోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



మహబూబాబాద్,ఫిబ్రవరి22,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని 18వ వార్డులోని అయ్యప్పస్వామి అన్నదాన సత్రంలో మున్సిపల్ కార్మికులకు బుధవారం హెల్త్‌క్యాంపు,కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు పనితో పాటు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మున్సిపాలిటీకి ఇద్దరు వైద్యులను కేటాయించి ప్రతినెలా కార్యాలయంలో హెల్త్‌క్యాంపు నిర్వహించాలని వైద్య అధికారులను కోరారు. అనంతరం కమిషనర్ ప్రసన్నరాణికి చైర్మన్ డాక్టర్ రామోహన్‌రెడ్డి బిపిని చూశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి,యుపిహెచ్‌సి వైద్యఅధికారి అబ్దుల్ రౌఫ్, హెచ్‌ఈవో రామకృష్ణ, స్టాఫ్‌నర్సులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి వ్యవస్థను కూల్చడం ద్వారానే సమస్యలు పోతాయి

మహబూబాబాద్(నెహ్రూసెంటర్), ,ప్రభాతవార్త):

భారతదేశంలో ప్రజలు తమపై కొనసాగుతున్న అనేకరకాల దోపిడిలను రూపుమాపడానికి వ్యవస్థ మార్పే ఏకైక పరిష్కారం అని సిపిఐ(ఎంఎల్)ప్రజాపంద జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న అన్నారు. సిపిఐ(ఎంఎల్)ప్రజాపంద ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రజాపంద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజాపంథ నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడి,అణిచివేత,వివక్షత పోవాలంటే



జనతా ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పాలకవర్గ పార్టీలు ప్రజలమధ్య చీలిక తీసుకొచ్చి మరింత కాలం అధికారాన్ని స్థిరపరుచుకుంటూ బహుళజాతి కంపెనీలకు దేశప్రజల శ్రమశక్తిని, సహజసంపదలను దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ తెస్తానన్న సిఎం కేసిఆర్ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విదానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, రావాక శంకరయ్య, ఆలకుంట్ల కొమురయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలు నన్నే గెలిపించాలి

### -ముల్కలపల్లి సభలో ఎమ్మెల్యే రెడ్యానాయక్



డోర్నకల్,ఫిబ్రవరి22,(ప్రభాతవార్త):

ఈ ప్రాంతంలోనే గత కొన్ని సంవత్సరాలుగా తాను చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ప్రజాప్రతినిధిగా తనను గెలిపిస్తున్నారని ఈసారి కూడా నన్నే గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, గ్రంథాలయ ప్రారంభం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో క్రీడామైదానాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. క్రీడామైదానంలో జిమ్ము ఏర్పాటుకు 5లక్షల నిధులు మంజూరి చేయడం జరుగుతుందని గ్రామంలో ఉన్న గంగమ్మ దేవాలయం వద్ద వీదిలైట్లు, చేతిపంపు ఏర్పాటుకు రూ.3లక్షలు మంజూరి చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో మహిళలకు ఉపాధి కోసం కుట్టుమిషన్‌లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కమలరామనాథం, సర్పంచ్ రాంప్రసాద్, ఎంపిటిసి నాగమణి, మధు, మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, తహశీల్దారు స్వాతిబిందు, ఎంపిడివో అపర్ణ, మండల పంచాయతీ అధికారి మున్వర్, పిఆర్ఏ మహేష్,హరిష్,హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా అవిర్భావ దినోత్సవం

బయ్యారం ఫిబ్రవరి22 ప్రభాతవార్త

సిపిఐ యంఎల్ ప్రజాపంథా పార్టీ ప్రథమ అవిర్భావ దినోత్సవంను అపార్టీ బుధవారం మండలంలోని వివిధగ్రామాలలో ఘనంగా జరిపారు.బయ్యారం ,ఇర్సులాపురం,కోటగడ్డ ,గంధంపల్లి గ్రామాలలో ఎర్రజెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలు మాట్లాడుతూ పార్టీ ఏర్పడి 22వతేదీతో సంవత్సరం అవుతుండటంతో రాష్ట్రకమిటి అవిర్భావదినోత్సవాలు జరపాలని ఇచ్చిన పిలుపులో బాగంగా ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజాపంథా ప్రజ ఉద్యమాలను పటిష్టపరుస్తూ ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, ప్రజాసమస్యల పరిష్కారం కొరకు అను నిత్యం పోరాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే ఎందరో అమరవీరులు ఈ ఎర్రజెండా కోసం రక్తతర్పణం చేశారని అ




అమరుల ఆశయ సాదన కోసం సిపిఐయంఎల్ ప్రజాపంథా కార్యకర్తలు విప్లవోద్యమంలో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం,మండల నాయకులు జక్కుల యాకయ్య, నూతక్కిమధుసూదన్‌రావు,కత్తిఅశోక్,కస్తాలశ్రీను, గండెలసోమయ్య,ఇరువ సుగుణ,ముత్యాల భద్రయ్య,పూజల లచ్చయ్య,బత్తుల ధనంజయ్య,కాష్మోలవెంకన్న,ఎస్‌కె జానీ తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## శంకర్‌కు అంతర్జాతీయ బహుమతి

మహబూబాబాద్,ఫిబ్రవరి21,(ప్రభాతవార్త):



ఈ నెల 19న నిర్వహించిన ఫొటోగ్రఫి సొసైటి ఆఫ్ అమెరికా, 54వ హౌరా కలర్ సెలూన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్ ఎర్రబోయిన శంకర్ ఉత్తమ ఫొటోగ్రఫి అవార్డు అందుకున్నారు. వివిధ దేశాల నుండి 463మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొనగా ఇతను తీసి పంపించిన నలుగురు స్త్రీలు కూర్చొని నవ్వుతూ ఉన్న చిత్రానికి బ్లాక్ అండ్ వైట్ విభాగంలో ప్రథమ బహుమతి వచ్చినట్లుగా ఆన్‌లైన్‌లో ప్రకటించినట్లు ఆయన శంకర్ తెలిపారు. జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు నీలం రమేష్, రెడిన్‌ల్యాబ్ లక్ష్మణ్, యాదగిరి,వెంకన్నచారి, హుస్సేన్‌ఖాన్, పిల్లి సతీష్, రాజు, బండి యాకన్న, గుడిపోయిన సతీష్‌లతో పాటు పలువురు ఫొటోగ్రాఫర్లు శంకర్‌ను అభినందించారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ,ఫిబ్రవరి22,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్‌లు అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సర్పంచ్ జినుకమణి ఇద్దయ్య ఆధ్వర్యంలో రెండవ విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 18సంవత్సరాలు నిండిన వారందరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామాలతోపాటు తండాలలో కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



టేకులపల్లి,(ప్రభాతవార్త):

అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం మార్చి 1న మండల కేంద్రంలో,2,3 తేదీ ఆలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) జిల్లా ప్రధాన కార్యదర్శి జీలకర పద్మ పిలుపు నిచ్చారు. బుధవారం మార్కెట్ యార్డులో జరిగిన టేకులపల్లి, గుం డాల, ఆళ్లపల్లి మండలాల కార్యకర్తలు, టీచర్ల సమావేశంలో మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం వర్కర్స్ పదం బాగా లేదని టీచర్ అని పేరు పెట్టారు కానీ టీచర్స్‌కు వర్తించేటటువంటి ఏ ఒక్క సౌకర్యం, ఉద్యోగ భద్రత,ఈఎస్ఐ, పిఎఫ్,రిటైర్మెంట్, కనీస వేతనాలు కూడా అమలు చేయట్లేదన్నారు. తదితర సమస్యల పరిష్కారానికై మార్చి నెలలో రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అబ్దుల్ నబి, శకుంతల, సారమ్మ, జయశ్రీ, రాజేశ్వరి, కౌసల్య, సుశీల, జయసుధ, అనసూర్య, భద్రమ్మ పాల్గొన్నారు.

# ప్రజాకంటక పాలనకు చరమగీతం పాడాలి : బిజేపి

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి22,ప్రభాతవార్త




రాష్ట్రంలో కేసీఆర్ ప్రజాకంటక పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. ప్రజగోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా చింతపల్లిరోడ్ వద్ద శక్తికేంద్రం ఇంచార్జ్ పూసాల శ్రీమాన్, శివాజినగర్‌లో కొలుపుల శంకర్, హరిపిరాల గ్రామంలో పులు గుజ్జ సాయిల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. కేసిఆర్ అసమర్ధ పాలన వల్ల రాష్ట్రంలో లిక్కర్, డ్రగ్స్, సాండ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని అన్నారు. నిజాంకంటే దారుణంగా సామాన్య ప్రజలపై పన్నులభారం మోపి సామాన్యుడి నడ్డివరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణలో అభివృద్ధి సాద్యమని తెలిపారు. కేంద్రం ఇస్తున్న నిధులను దారిమళ్లించి వాటి పేర్లు మార్చి తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్న కేసిఆర్‌కు బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదగాని సోమయ్య, పాకనాటి దామోదర్‌రెడ్డి, పల్లె కుమార్, బొచ్చు సురేష్, రాములు, రాం మోహన్‌రెడ్డి, కుమార్,రవిబాబు, పులేందర్, రాజేష్, రాజకుమార్, వినయ్‌శర్మ, నవీన్, శివ,సాయి, సంతోష్,రాజేందర్, రాజు,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మండల కేంద్రంలో దోమల నివారణ చేపట్టాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త



మండల కేంద్రంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని కాంగ్రేస్ పార్టీ యూత్ నాయకులు మద్ది రాజేష్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.... .గ్రామంలో దోమల బెడద ఉన్నందున గ్రామప్రజలు విష జ్వరాలకు గురైయ్యే ప్రమాధం ఉందన్నారు. గతంలో గ్రామ ప్రజల శ్రేయస్సుకై దోమల బెడదను నివారిం చడానికి గ్రామస్థిరనివాస ఉద్యోగుల సంఘం నుండి గ్రామప్రజలను దోమ కాటుకు గురికాకుండా నివారించడానికి ఫాగింగ్ మిషన్‌ను గ్రామ పంచాయతీకి ఇచ్చారన్నారు. ఫాగింగ్ మిషన్ ఉన్నా దోమల మందు స్ప్రే చేయకపోవడం బాదాకరం అన్నారు. ఇప్పటికైన సంబందిత అధికారి స్పందించి తక్షణమే గ్రామంలో వాడవాడన ఫాగింగ్ చేసి దోమల బారినుండి ప్రజలను కాపాడుకోవల్సిన బాద్యత ఉందన్నారు. లేదంటే యూత్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు.

## వివక్షత విప్లవ ఉద్యమాల ద్వారానే సాధ్యం

దంతాలపల్లి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



సమాజంలో వివక్షత పోవాలంటే విప్లవ ఉద్యమాలతోనే సాధ్యమవుతుందని సిపిఐ(ఎంఎల్)ప్రజాపంథ తొర్రూరు డివిజన్ నాయకులు సేగం యాకయ్య అన్నారు. బుధవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో పార్టీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలపై కొనసాగుతున్న అనేకరకాల దోపిడిలను రూపుమాపడానికి విప్లవమే ఏకైక మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏరుగొండ ఉప్పలయ్య, శ్రీనివాస్, కొమురయ్య, ప్రవీణ్, బిక్షం, వెంకన్న, రాజన్న తదితరులు ఉన్నారు.

## వామ్మో.. వీది కుక్కలు..

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

గత కొంతకాలం నుండి డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధితోపాటు మండలంలోని వివిధ గ్రామాలల్లో వీది కుక్కలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లాలంటే కుక్కల భయంతో అనుకున్న ప్రదేశాలకు వెళ్లలేక పోతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో కుక్కలదాడిలో అనేకమందికి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా గతంలో సంబందిత అధికారులతోపాటు వార్డు కౌన్సిలర్‌లకు కుక్కల బెడదతో ఇబ్బందులు అవుతున్నాయని విన్నవించుకున్నా ఫలితం లేదని కొయ్యడ సాంబశివ తెలిపారు. ఇటీవల హైద్రాబాద్‌లో వీదికుక్కల దాడిలో ఒ బాలుదు మృతిచెందిన సంఘటన చూస్తుంటే ఇక్కడ కూడా అదేపరిస్థితి దాపురిస్తుందనే భయాందోళన కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వీదికుక్కల నివారణ చర్యలు చెపట్టి వాటి నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## దోపిడి వ్యవస్థను అంతం చేయాలి

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త



సమాజంలో జరుగుతున్న దొపిడి వ్యవస్థను అంతం చేయాలని సిపిఐ(ఎంఎల్)ప్రజాపంద డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని విశ్రాంతిభవనం వద్ద పార్టీ ప్రథమ వార్సికోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో రకరకాల రూపాలల్లో ప్రజలపై సాగుతున్న డోపిడి, అణిచివేత, వివక్షత పోవాలంటే జనతా ప్రజాతంత్ర విప్లమవార్గంలో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, యాకయ్య, శేఖర్, బాలు, చరణ్, వెంకటయ్య, శ్రీనివాస్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## అక్రమ రియల్‌దందాను అరికట్టండి

-మంగపేట రెవెన్యూ సమస్యలపై చర్చ

-అధికార పార్టీ నాయకులైనా నిబంధనలు తప్పనిసరి

-అడిషనల్ కలెక్టర్‌తో సమావేశంలో

జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్

ములుగు జిల్లా ప్రభాతవార్త:



ములుగు జిల్లా కేంద్రంలోని సమీప ప్రాంతాల్లో అక్రమ రియల్ దందాను అరికట్టాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. ఈ మేరకు ఆయ ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్‌తో సమా వేశంమయ్యారు. గత కొంతకాలంగా ములుగు జిల్లా కేంద్రంలో వ్యవసాయ భూములను నిబంధ నలకు విరుద్దంగా వెంచర్లు ఏర్పాటు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న రియల్టర్లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో డిటిసిసి లే అవుట్ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లను తొలగించి వాటికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు. అమాయక ప్రజలను ఆసరగా చేసుకుని ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను కట్టబెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి దందాను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు అయినా ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎంత వారిపైనైన ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగపేట మండల రెవెన్యూ సమస్యల గురించి కూడా చర్చించారు. మంగపేట మండల ప్రజల భూముల యొక్క సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ మంగపేట వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, రాజు యాదవ్, ఊడుగుల శ్రీనివాస్, చిట్టమల్ల సమ్మయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తాం

దంతాలపల్లి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



గ్రామాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంకోసం కృషిచేస్తామని ఎంపిపి ఒలాద్రి ఉమ అన్నారు. బుధవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో 13లక్షల నిధులతో రోడ్డునిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పాటుపడుతుందని ప్రజల సహకారంతో పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబాకుల వెంకన్న, సర్పంచ్ అల్లం కృష్ణ, ఉపసర్పంచ్ శామకురి సత్తెమ్మ,గ్రామపంచాయతీ కార్యదర్శి సృజన, వార్డు సభ్యులు వీరస్వామి, వెంకన్న, రాచకొండ హెమలత, బిఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## కవల పిల్లలుగా జన్మించడం అదృష్టం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కవల పిల్లలుగా జన్మించడం ఎంతో అదృష్టమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కవలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కవల పిల్లలను చూస్తే ఎంతో వింత కలుగుతుందన్నారు. కవలలను గుర్తు పట్టడ ం ఎంతో కష్టమన్నారు. పలు సందర్భాల్లో కవల పిల్లలు కూడా ఇబ్బందులు పడతారని గుర్తు పట్టక ఒకరిని బదులు మరొకరిని సంభోదించే ఆస్కారం ఉంటుందన్నారు. ఇంత మంది కవలలను ఒకే వేదిక మీదకు రావడం అభినందనీయమన్నారు. కవల పిల్లలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చిన చలిగంటి రామారావు, లక్ష్మణ్‌లను ఆయన అభినందించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, చందు నాగేశ్వరరావు, అనంతుల ఆంజనేయులు, కాటమరాయుడు, ప్రసాద్‌రెడ్డి, తుమ్మలపల్లి భాస్కర్, మామిడి రామారావు, వంటిపులి శ్రీనివాస్, జయ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు, చలిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బస్‌పాస్‌ల మేళా

నడిగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం వికలాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి శిబిరాన్ని ప్రారంభించారు. కోదాడ ఆర్టీసి అధికారులు వికలాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు గురవయ్య, ఆర్టీసి అధికారులు రవికుమార్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి



గంగారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
కేంద్రంలోని బిజెపి, రా ష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక పాలనపై క్రియాశీలక పోరాటాలకు శ్రీకారం చుట్టాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు పూనెం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రజాపంథా ప్రథమ వార్షికో త్సవం సందర్భంగా బుధవారం మండలంలోని పందెం, కొడిశలమిట్ట, కాటినాగారం, మర్రి గూడెం గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశాల్లో ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల చట్టాలను తీసుకువస్తూ దేశ ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ సంపదలను ఆయా సంస్థలకు దోచిపెడుతున్నదన్నారు. ఇక రా ష్ట్రంలో బంగారు తెలంగాణ తెస్తానన్న కెసిఆర్ ఎనిమిది సంవత్సరాలలో ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తి విఫలమయ్యారని ఆరోపించారు. జనతా ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు పూనెం భిక్షం, నాగేశ్వర్‌రావు, కోటి, రాము, నరేష్, మురళి, వెంకటయ్య, సారయ్య, రపకాష్, సతీష్ పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను పుణికి పుచ్చుకోవడమే భవిష్యత్తుకు పునాది




నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
కమ్యూనిస్టు కార్యకర్తల మరణం సమ సమాజ మార్పుకు తీరని లోటని కష్టజీవులకు తగిన న్యా యం జరగాలంటే ఎర్రజెండా విస్తరణ ద్వారా ఆ దిశలో ప్రజలు ఆలోచించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. బుద వారం అమరజీవి గిరబోయిన ఎల్లస్వామి సంతాప సభ ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో కౌశెట్టి సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రే డ్ గాదగోని రవి మాట్లాడుతూ అమరజీవి కామ్రే డ్ ఎల్లస్వామి అనారోగ్యంతో మరణించడం క మ్యూనిస్టు ఉద్యమాలకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దారపు రమేష్, పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజ మౌళి, కౌశెట్టి, సదానందం, రమేష్, మాషూక్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నడిపిస్తున్నా కోచింగ్ సెంటర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణంలో అనుమతి లేకుండా నడిపిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఎబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదిర్శ బొట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఉన్న ప్రైవేటు నవోదయ గురుకుల సెట్ సైనిక్ కోచింగ్ పేర్ల మీద విద్యార్థుల విద్యార్థి యొక్క తల్లిదండ్రుల వద్ద 30 నుంచి 40వేల రూపాయలు వస్తుంది. విద్యార్థులకు కనీసం సౌకర్యాలు లేకుండా ఇరుకైన గదుల్లో ఉంచి కోచింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు. కనీస ప్రమాణాలు లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. క్రమంలో శ్రీకాంత్, వినయ్‌కుమార్, రమేష్, సందీప్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అంతర్గత మార్కుల పరిశీలన

నల్లబెల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
మండలం కేంద్రంలోని కారుణ జ్యోతి ఇంగ్లీషు మీడియం, మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందిగామ, రంగాపూర్‌లను పదో తరగతి అంతర్గత మార్కుల పరిశీలన బృం దం బుదవారం పరిశీలించారు. విద్యార్థుల మార్కుల రిజిస్టర్‌ను పరిశీలించిన అనంతరం తగు సూచనలు చేస్తూ 56మంది విద్యార్థులకు గాను వారి మార్కుల రిజిస్టర్‌ను పరిశీలించి తగు సూచనలు చేసినట్లు బృందం లీడర్లు ఏ.రామ స్వామి, వి.సదాశివరావు పేర్కొన్నారు. విద్యా ర్థుల ఉత్తీర్ణత శాతం రాభోయే పబ్లిక్ పరీక్షల్లో జీపిఏ 10/10 వచ్చే విధంగా విద్యార్థులను సమసిద్దులను చేయాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.శ్రీధర్‌బాబు, అశోక్, నటరాజు, కిషన్, సవిత, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.



## ప్రైవేటు వాహనాల్లో వెళితే ప్రమాదాలు



నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
ప్రైవేటు వాహనాల్లో వెళితే ప్రమాదాలు జరుగుతాయని సర్ప ంచ్ మండల రవీందర్ అన్నారు. మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో బుధవారం నర్సంపేట ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరాలంటే ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయాలన్నారు. ఆర్టీసిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపసర్పంచ్ భూక్య వీరన్న, ఎంపిటిసి వినయ్, ఆర్టీసి సిబ్బంది, కుమార్, మహిపాల్, రవీందర్ పాల్గొన్నారు.

## పుస్తకాల పంపిణీ

నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీలో నోట్ పుస్తకాలను ట్రస్ట్ అధ్యక్షులు గోకా రామస్వామి అందజేశారు. ఈ సందర్భంగా గోక రామస్వామి మాట్లాడుతూ గోక వినోద బాబు సామాజిక సేవలో భాగంగా గోకా లీలావతి 14వ వర్ధంతి సందర్భంగా పద్మశాలి పిల్లలకు మెటీరియల్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బాల్నె సర్వేశం, డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పెండెం శివానంద్, కమిటీ సభ్యులు కార్యదర్శి సుభాష్, జడల శ్రీనివాస్, బూర రాజశేఖర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మత్స్యకారుల నైపుణ్యత పరీక్ష

మంగపేట రూరల్ ప్రభాతవార్త:
మంగపేట మండలంలోని బోరు నర్సాపూర్, వాడగూడెం గ్రామాలలోని గిరిజన మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై ములుగు జిల్లా మత్స్య శాఖ అధికారి పిల్లి శ్రీపతి ఆధ్వర్యంలో మూడు రకాల వృత్తి నైపుణ్యత పరీక్షలు 1 వలలు విసరడం, 2 ఈత కొట్టడం, 3 వల లాగడం లాంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజన మత్స్య కారులకు ప్రభుత్వం నుంచి ఉచిత వలలు, 75 శాతం రాయితీతో సైకిళ్లు, మోటార్ వెహికిల్ లాంటి యాత్రలతో పాటు ప్రమాద భీమా కింద రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాడగూడెం మాజీ సర్పంచ్ వాసం బుచ్చయ్య, ఉమ్మడి వరంగల్ సొసైటీ డైరెక్టర్ రవి, మౌనిక, కృష్ణ, మత్స్య శాఖ సిబ్బంది, మోబిలిజెర్స్ మడి శోభన్, జోగ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్‌చెడలో చేతి పంపు ప్రారంభం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బుదవారం చేతి పంపును ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్ మధుర వాణిల ఆధ్వర్యంలో ఇటీవలే చేతి పంపును ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ తూటి పావని సమక్షంలో చేతి పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగునీటి చేతి పంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున ఈ చేతిపంపు ఎంతో దోహదపడుతుందన్నారు. గ్రామంలో చేతి పంపు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను గ్రామ సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భానోతు వీరన్న, అకుల అశోక్‌గౌడ్, గండం శ్రీకాంత్, పవన్‌కుమార్, వార్డు సభ్యులు, ఆకుల అశోక్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, శ్రీను తదితరులుపాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
మండలంలోని పొనుగోడు గ్రామంలో బుధవారం జరిగిన దివంగత మాజీ సర్పంచ్, టిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు దామెర సర్సయ్య కూతురు మౌనిక వివాహ వేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పెళ్లి కానుకగా నూతన వస్త్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుదు కాసింతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం

గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
మండలంలోని పొనుగోడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గుల లక్ష్మయ్య, లచ్చువమ్మల కూతురు స్రవంతి వివాహం సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు రూ.5వేలు ఆర్థికసాయమందించాడు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు బెజ్జం రమేష్, చీదురు వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు కటార్‌సింగ్, సమ్మక్క, జయపాల్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థ మార్పుతోనే దోపిడికి అడ్డుకట్ట



గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
సమాజంలో ప్రజలపై కొనసా గుతున్న దోపిడి, దౌర్జన్యాలు రూపుమాపాలంటే వ్యవస్థలో మార్పు ద్వారానే అది సాధ్యమని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గూడూరులో బుధ వారం ప్రజాపంథ ప్రథమ వార్షికోత్సవం నిర్వహించగా మండల నాయకుడు ఈరెల్లి మల్లేష్ పార్టీ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దేశంలో ప్రజలపై అనేక రూపాల్లో అణచివేత, వివక్ష కొనసాగుతున్నదన్నారు. దీనిని నిరోధించడానికి జనతా ప్రజాతంత్ర విప్లవ మార్గంలో ప్రజలు పోరాడాలని అన్నారు. పాలక వర్గ పార్టీలు ప్రజల మధ్య చీలికలు తెచ్చి మరింతకాలం తమ అధికారం నిలబెట్టుకునే స్వార్థ బుద్ధితో పని చేస్తున్నాయన్నారు. కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలోని కెసిఆర్‌లు కొనసాగిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటాలు చేపట్టి ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యదర్శి షైండ్ల యాకయ్య, కొమురుమల్లు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రుల పర్యటన

## విస్తృత ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం
## మంత్రుల రాక సందర్భంగా భారీ బందోబస్తు




**భూపాలపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం, భూపాలపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు గురువారం హాజరు అవుతున్నందున జిల్లా యంత్రాంగం పలు ఏర్పాట్లు చేస్తున్నది. మంత్రులు హాజరు అయ్యే ప్రదేశాలతో పాటు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనే ప్రాంతాల్లో తగు ఏర్పాట్లు చేశారు. గురువారం భూపాలపల్లి నియోజక వర్గంలోని గణపురం, భూపాలపల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కే తారకరామారావు, పంచాయతీరాజ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌లు హాజరు కానున్నారు. గురువారం ఉదయం 9.30 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బేగంపేటకు బయలుదేరి ప్రత్యేక హెలికాప్టర్‌లో గణపురం రానున్నారు. గణపురం మండల కేంద్రంలో తహసీల్దార్ నూతన కార్యాలయ భవనంను, మహాత్మజ్యోతిబా పూలే రెసిడెన్షియల్ బాలికల స్కూల్‌ను ప్రారంభిస్తారు. అనంతరం మంజూర్ నగర్ సమీపంలో సింగరేణి సంస్థ కార్మికుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను, భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ఆర్అండ్‌బి అతిధి గృహంను, దివ్యాంగుల కమ్యూనిటి హాల్‌ను, వేశాలపల్లి వద్ద నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను, మున్సిపాలిటి మిని స్టేడియం, స్ట్రీట్ వెండర్స్ దుకాణ సమూదాయంను , జిల్లా గ్రంధాలయ సంస్థ భవన నిర్మాణంకు శంకుస్థాపన చేస్తారు. మద్యాహ్నం 2.15కు భోజన విరామం అనంతరం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 5.30కు బాస్కర్‌గడ్డ నుండి హెలికాప్టర్‌లో బేగంపేట్ ఏయిర్‌ఫోర్టుకు వెళ్తారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర అద్యక్షుడు బి వెంకట్రావుతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరతో కలసి మంత్రులు ప్రారంభోత్సవం చేసే ప్రదేశాలను బుధవారం పరిశీలన చేశారు. బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభ సమావేశ స్థలంను పరిశీలన చేశారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి పటణంలోని ప్రధాన రోడ్లు, కాలనీలు, ఆయా కార్యాలయాల వద్ద పెద్దపెద్ద కటౌట్లు, జండాలు, ప్లెక్సీలను ఏర్పాటు చేసి స్వాగత బ్యానర్లు కట్టారు.




# పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**లింగాలఘణపురం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**

జిల్లాలో పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుతాగించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పశుసంపదకు పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి కృషిచేస్తుందని అన్నారు. పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎండాకాలంలో మూగజీవాలు రక్షణకోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నట్టల నివారణ మందు పంపిణీ వలన పశుసంపద అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈనెల 22నుంచి 28వరకు జిల్లాలో (24)టీంలతో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని గొర్రెలు, మేకల కాపరులు పాడిపరిశ్రమ రైతులు గమనించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.లక్ష్మీమనోహర్, డాక్టర్ నర్సయ్య, అనిత, భగవాన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన
# విజయవంతం చేయాలి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గంలో గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి నాయకులు, కార్యకర్తలను కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో బుధవారం పాదయాత్ర నిర్వహించి మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి మహిళలకు బొట్టు పెట్టడం జరిగింది. భూపాలపల్లి నియోజక వర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటిఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ హాజరు అవుతున్నందున అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సింగరేణి కార్మిక కుటుంబాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో మంత్రులు పాల్గొంటారని, ఇందుకోసం పెద్ద సంఖ్యలో నాయకులు హాజరు కావాలని కోరారు. బుధవారం నిర్వహించిన పాదయాత్రలో గండ్ర జ్యోతి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కౌన్సిలర్‌లు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**

జిల్లోలోని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజల మన్ననలను పొందాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులకొరకు కోట్లలో నిధులు మంజూరు చేస్తుందని అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులు సకాలంలో పూర్తి అయ్యేవిధంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నియోజకవర్గస్థాయిలో 2014నుండి నీటిపారుదలశాఖ, రోడ్డుభవనాలశాఖ, పంచాయతీరాజ్,వైద్యవిధానం, గిరిజన సంక్షేమం వంటి ప్రధాన శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపై ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగిపంటకు నీరు అందేవిధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో డివియం 48 ద్వారా ఎస్ఆర్ఎస్‌పి కాలువల నుండి వచ్చే నీటితో 60వేల ఏకరాలు సాగవుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 95శాతం ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చివరి రైతువరకు సాగునీరు అందేవిధంగా రైతులందరు సమన్వయంతో సహకరించుకోవాలన్నారు. మన ఊరు..మనబడి కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని నిధులు ఉన్నందున పనులు త్వరితగతిన పూర్తిచేసి బిల్లుల చెల్లింపులకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యలో రాష్ట్రంలో జిల్లా అత్యంత వెనుకబడి ఉందన్నారు. ఆసుపత్రులలో రేడియాలజి,డయాగ్నస్టిక్‌హబ్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో వైద్యసేవలను ఉచితంగా నిరుపేదలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా 50948మందికి స్క్రీనింగ్‌చేసి 7735మందికి రీడింగ్ గ్లాసులు, 3679మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి 5లక్షల నిధులు వెచ్చించినట్లు తెలిపారు. సీసీరోడ్డు,కమ్యూనిటీహాలు వంటి శాశ్వత పనులు చేపడితేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. తన నియోజకవర్గంలో 33గ్రామపంచాయతీ భవనాలు మంజురుకాగా ఒక్కొ భవనాన్ని 20లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, డేవిడ్, ఇంజనీరింగ్ అధికారులు వెంకటేశ్వరరావు, నారాయణ, తానేశ్వర్, సురేష్, జిల్లా అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీలను దగాచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## ఉత్తర్‌ప్రదేశ్ ఎంపీ రాంజీ గౌతమ్



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి22ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీలను దగాచేస్తున్నాయని బీఎస్పీ ఏడురాష్ట్రాల జాతీయ కన్వీనర్ ఎంపీ రాంజీ గౌతమ్ విమర్శించారు. బుధవారం డివిజన్ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని కెఆర్.గార్డెన్‌లో బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుజన ఆత్మీయ నియోజకవర్గ సమావేశంలో రాంజీ గౌతమ్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొనిమాట్లాడారు. ఇప్పుడున్న పార్టీలు దొరల పార్టీలని, రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు దొరలదగ్గర పాలేర్లుగా పనిచేస్తున్నారన్నారు. బీఎస్పీ పార్టీ దొరల పార్టీ కాదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలు దొరల పార్టీలో చేరి కేసీఆర్‌కు బానిసలయ్యారని పేర్కొన్నారు. వీరు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. దళితబంధు, గొర్లు, బర్లు ఇచ్చేపథకాలు మనల్ని బోర్లించే పథకాలన్నారు. తాను మండల, గ్రామస్థాయిలో కమిటీలనుపరిశీలించడానికి వచ్చానని ఆయన తెలిపారు. పదిరోజుల పర్యటనలో భాగంగా రేపు వర్ధన్నపేట, కరీంనగర్‌లో కమిటీలను పరిశీలిస్తామని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో లక్షల మంది పేదలకు ఇండ్ల పట్టాలు, ఇండ్లు కట్టించిన ఘనత మాయావతికి దక్కుతుందన్నారు. బీఎస్పి గెలిస్తేనే పేదల బతుకులు మారుతాయని, మీ అమూల్యమైన ఓటును డబ్బులకు అమ్ముకోవద్దని, రానున్న ఎన్నికల్లో బీఎస్పీకి వేసి మీ భవిష్యత్‌ను మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ గొల్ల సతీష్, వెంకటేష్, చౌహాన్, దయానందరావు, నీర్మాల రత్నం, సిద్దయ్య, అడ్లూరి పద్మ, కొల్లూరి రజని,బొడ్డురాహల్‌రాయ్ పాల్గొన్నారు.